WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989894528

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కోసం

వరంగల్

ఆదివారం 15 సెప్టెంబర్ 2024

పేజీలు :8

హన్మకొండ - భూపాలపల్లి - ములుగు - మహబూబాబాద్ - జనగాం

# స్టేషన్‌ఘన్‌పూర్ పురపాలకమయ్యేనా?


- 'ఘన్‌పూర్'కు అందని ద్రాక్షలా మునిసిపల్ హోదా
- అన్ని అర్హతలున్నా పక్కన పెట్టిన వైనం
- నీటిమూటలుగానే నేతల ప్రకటనలు
- కడియం చొరవపైనే ప్రజల ఆశలు

2 లో

వేగంగా అభివృద్ధి చెందుతోంది. జాతీయ రహదారి, రైల్వేస్టేషన్ ఉండటంతో పాటు రెవెన్యూ డివిజన్ కేంద్రంగా మారింది. కోర్టు కూడా మంజూరైంది. ఇన్ని ఉన్నా పురపాలక హోదాకు మాత్రం స్టేషన్ ఘన్‌పూర్ నోచుకోవడం లేదు. ఘన్‌పూర్ కంటే తక్కువ జనాభ, విస్తీర్ణం తక్కువ ఉన్న మండల కేంద్రాలను గత ప్రభుత్వం మున్సిపాలిటీగా చేసి ఘన్‌పూర్‌ను మాత్రం విస్మరించింది. గత ప్రభుత్వంలో ఇక్కడి నుంచి ఇద్దరు ఉపముఖ్యమంత్రులుగా పనిచేసినా పురపాలకంగా మార్చలేక పోయారు అనే విమర్శలు వెల్లువెత్తాయి. 2018 ఎన్నికల ముందు నుంచి ఘన్‌పూర్‌ను మున్సిపాలిటీగా చేయాలనే ప్రధాన డిమాండ్ ఉన్నా అది కార్యరూపం దాల్చలేదు. 2019లో బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో 71కొత్త మున్సిపాలిటీలను ప్రకటించింది.




# ప్రజా జ్యోతి ఎఫెక్ట్........



Officer, Hanumakonda vide proceedings reference 3rd read above also invokes action against Sri A.Ravinder Goud, President of the PACS Ltd., Atmakur U/S 21-A (1)(C) of the TCS Act 1964.

**ORDER:**

Therefore, now, in excise of the powers vested on me U/s 21-A (1)(C) of the TCS Act, 1964 read with G.O.Ms.No.1, Agriculture and Cooperation Department (Coop-II) dated 10.01.2024, I, do here by disqualify Sri A.Ravinder Goud, President of the Primary Agriculture Cooperative Society Ltd, Atmakur for being continued as the President of the Society with immediate effect. Further I do hereby appoint Sri Jangam Prabhakar Goud, Vice President of Primary Agriculture Cooperative Society Ltd., Atmakur to act as In-charge President of the Society for a period of (06) months or till the elections to the post of President is conducted by the Registrar, whichever is earlier or until further orders.

Given under my hand and seal of this office on this 12th day of September, 2024.

J.R / Dist. Coop. Officer * Hanumakonda

Joint Registrar/
District Cooperative Officer
Hanumakonda (FAC)
Joint Registrar/Dist. Cooperative Officer
Hanumakonda (FAC)

To
Sri A.Ravinder Goud, President, PACS Ltd., Atmakur.
Sri J.Prabhakar Goud, Vice President, PACS Ltd., Atmakur.
Copy to the Secretary, PACS Ltd., Atmakur with instructions to serve the notices to the concerned individuals and submit the dated acknowledgment to this office.
Copy to the Notice board of the Society.
Copy to the CEO, WDCCB Ltd., Warangal for information and for taking necessary action.
Copy to the Manager, WDCCB Ltd., Atmakur Branch and for taking necessary action.
Copy to the Stock File.

- ఆత్మకూరు పిఏసిఎస్ చైర్మన్ సస్పెండ్...
- అవినీతిని ముందే చెప్పిన ప్రజా జ్యోతి.
- ఉత్తర్వులు జారీ చేసిన డీసీవో నీరజ..




వివరాలు 2లో..

# స్టేషన్‌ఘన్‌పూర్ పురపాలకమయ్యేనా?


**స్టేషన్‌ఘన్‌పూర్ :** వేగంగా అభివృద్ధి చెందుతోంది. జాతీయ రహదారి, రైల్వేస్టేషన్ ఉండటంతో పాటు రెవెన్యూ డివిజన్ కేంద్రంగా మారింది. కోర్టు కూడా మంజూరైంది. ఇన్ని ఉన్నా పురపాలక హెూదాకు మాత్రం స్టేషన్ ఘన్‌పూర్ నోచుకోవడం లేదు. ఘన్‌పూర్ కంటే తక్కువ జనాభ, విస్తీర్ణం తక్కువ ఉన్న మండల కేంద్రాలను గత ప్రభుత్వం మున్సిపాలిటీగా చేసి ఘన్‌పూర్‌ను మాత్రం విస్మరించింది. గత ప్రభుత్వంలో ఇక్కడి నుంచి ఇద్దరు ఉపముఖ్యమంత్రులుగా పనిచేసినా పురపాలకంగా మార్చలేక పోయారు అనే విమర్శలు వెల్లువెత్తాయి. 2018 ఎన్నికల ముందు నుంచి ఘన్‌పూర్‌ను మున్సిపాలిటీగా చేయాలనే ప్రధాన డిమాండ్ ఉన్నా అది కార్యరూపం దాల్చలేదు. 2019లో బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో 71కొత్త మున్సిపాలిటీలను ప్రకటించింది. ఆ సమయంలో ఘన్‌పూర్‌ను పక్కన పెట్టింది. అనంతరం ప్రజల నుంచి ఒత్తిడి పెరుగడంతో 2023 ఫిబ్రవరి 27వ తేధిన హన్మకొండ జిల్లా వేలేరు మండలంలోని సోడాషాపల్లి గ్రామంలో జరిగిన బీఆర్ఎస్ సభలో అప్పటి మంత్రి కేటీఆర్ ఘన్‌పూర్‌ను మున్సిపాలిటిగా చేస్తామని, ప్రతిపాదనలు పంపాలని సూచించారు. దీంతో చాగల్, శివునిపల్లి, ఘన్‌పూర్ గ్రామాలను కలుపుకొని మున్సిపాలిటీ చేసేలా ప్రతిపాధనలు పంపారు. ఈ నేపథ్యంలో 2023 అసెంబ్లీ ఎన్నికలలోపే ప్రకటిస్తారని అందరూ భావించినా అది జరగలేదు. తాము మళ్లీ అధికారంలోకి రాగానే ఘన్‌పూర్‌ను పురపాలకంగా మార్చుతామని బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేశారు. కానీ బీఆర్ఎస్ అధికారం కోల్పోవడంతో స్టేషన్‌ఘన్‌పూర్ మునిసిపాలిటీ ప్రతిపాదనలు అటకెక్కాయి. ఘన్‌పూర్ ఎమ్మెల్యేగా బీఆర్ఎస్ నుంచి కడియం శ్రీహరి గెలవడం, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో పురపాలక హెూదా ప్రశ్నార్థకంగా మారింది. కానీ అనంతర రాజకీయ పరిణామాల్లో కడియం శ్రీహరి బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరడంతో ఘన్‌పూర్ పురపాలకంగా మారుతుందన్న ఆశ ప్రజల్లో మళ్లీ చిగురించింది. ఆయన నాయకత్వంలో ఘన్‌పూర్ మున్సిపాలిటీ ప్రకటన వస్తుందని ప్రజలు ఎదురుచూస్తున్నారు.

**పంచాయతీ ఎన్నికలకు కసరత్తుతో మునిసిపాలిటీపై సందిగ్ధం..**

ఇప్పటికే గ్రామాల వారీగా పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముం దే ఎంపీడీవో కార్యాలయ అధికారుల ఆధ్వర్యంలో వార్డుల వారీగా ఓటర్ల జాబితాలను రూపొందించారు. ఓ వైపు జీపీ ఎన్నికలకు కసరత్తు జరుగుతున్న క్రమం లో ఘన్‌పూర్‌ను మున్సిపాలిటీగా ప్రభుత్వం ప్రకటించ కపోవడంతో మూడు గ్రామాలకు చెందిన ప్రజల్లో ఉత్కంఠ నెలకొంది. అసలు ఘన్‌పూర్ మున్సిపాలీటి అవుతుందా, కాదా అనే అంశమై సందిగ్ధం నెలకొంది. 2011 జనాభ లెక్కలను అనుసరించి స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రం పట్టణ జనాభా 12,271 ఉండగా, శివుని పల్లి పట్టణ జనాభా 6,242, ఈ రెండింటి జనాభా కలి పితే మొత్తం 18,963 ఉండంతో అందరూ మున్సిపాలి టీ అవుతుందని అనుకున్నారు. ప్రస్తుతం ఘన్‌పూర్ పట్టణ జనాభా సుమారు 20 వేల వరకు చేరుకోగా, శివునిపల్లి పట్టణ జనాభా సుమారు 10వేల వరకు ఉంది. ఘన్‌పూర్ పట్టణ పరిధిలో రెవెన్యూ డివిజన్ కార్యాలయం, రైల్వే స్టేషన్, బస్టాండ్, సమృద్ధిగా తాగునీరు, విస్తృతంగా పట్టణీకరణ జరుగుతోంది. ఇన్ని సదుపాయాలున్న ఘన్‌పూర్‌ను ఇప్పటికైనా మున్సి పాలిటీ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రజా జ్యోతి ఎఫెక్ట్.......

**ఆత్మకూరు, సెప్టెంబర్ 14, ప్రజా జ్యోతి.**


Officer, Hanumakonda vide proceedings reference 3rd read above also invokes action against Sri A.Ravinder Goud, President of the PACS Ltd., Atmakur U/S 21-A (1)(C) of the TCS Act 1964.

ORDER:

Therefore, now, in excise of the powers vested on me U/s 21-A (1)(C) of the TCS Act, 1964 read with G.O.Ms.No.1, Agriculture and Cooperation Department (Coop-II) dated 10.01.2024, I, do here by disqualify Sri A.Ravinder Goud, President of the Primary Agriculture Cooperative Society Ltd, Atmakur for being continued as the President of the Society with immediate effect. Further I do hereby appoint Sri Jangam Prabhakar Goud, Vice President of Primary Agriculture Cooperative Society Ltd., Atmakur to act as In-charge President of the Society for a period of (06) months or till the elections to the post of President is conducted by the Registrar, whichever is earlier or until further orders.

Given under my hand and seal of this office on this 12th day of September, 2024.

J.R / Dist. Coop. Officer, Hanumakonda

Joint Registrar/
District Cooperative Officer
Hanumakonda (FAC)
Joint Registrar/Dist. Cooperative Officer
Hanumakonda (FAC)

To
Sri A.Ravinder Goud, President, PACS Ltd., Atmakur.
Sri J.Prabhakar Goud, Vice President, PACS Ltd., Atmakur.
Copy to the Secretary, PACS Ltd., Atmakur with instructions to serve the notices to the concerned individuals and submit the dated acknowledgment to this office.
Copy to the Notice board of the Society.
Copy to the CEO, WDCCB Ltd., Warangal for information and for taking necessary action.
Copy to the Manager, WDCCB Ltd., Atmakur Branch and for taking necessary action.
Copy to the Stock File.


హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం వ్యవసాయ సహకార సంఘంలో అవినీతిని ముందే పసిగట్టి పైసా వసూల్.... అనే కథనం ప్రచురించిన ప్రజాజ్యోతి. దానికి స్పందించిన అధికారులు. సహకార సంఘం కార్యాలయంలో జరిగిన అవినీతి అక్రమాలకు చైర్మన్ ఏరుకొండ రవీందర్ పాల్పడ్డాడని నిర్ధారణ చేసి సస్పెండ్ చేస్తూ డీసీవో నీరజ ఉత్తర్వులు జారీ చేశారు. శనివారం సొసైటీ డైరెక్టర్లు నత్తి సుధాకర్, రేవూరి జైపాల్ రెడ్డితో పాటు పలువురు డైరెక్టర్లు రైతుల నుండి సొసైటీ చైర్మన్ ఏరుకొండ రవీందర్ డబ్బులు వసూలు చేశారని, వివరాలతో డీసీఒకు ఫిర్యాదు చేశారు. విచారణలో అవినీతి అక్రమాలు నిరూపణ కావడంతో చైర్మన్ ను సస్పెండ్ చేస్తూ డీసీవో ఉత్తర్వులు జారీ చేశారు. ఆరు నెలలు పదవి కాలం ముందు చైర్మన్ సస్పెండ్ కావడంతో వైస్ చైర్మన్ జనగాం ప్రభాకర్ గౌడ్ ను ఇంచార్జ్ చైర్మన్ గా నియమిస్తూ జిల్లా కో ఆపరేటివ్ సహకార సంఘం అధికారి నీరజ ఉత్తర్వులను జారీ చేశారు.

# నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యం

**రానున్న రోజులలో మంథని ప్రాంతంలో మరిన్ని పరిశ్రమలు కంపెనీలు**

**మారుమూల గ్రామాల్లో ఉపాధి కల్పన కోసం ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం అందిస్తాం**

**రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు**




**మంథని :** మారుమూల మంథని నియోజకవర్గంలోని చదువు కున్న నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. మంథని పట్టణం గోదావరిఖని రోడ్డులో గల గీట్లస్ హబ్ లో శనివారం హైదరాబాద్ కు చెందిన సెంటిలియన్ నెట్వర్క్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాఫ్ట్ వేర్ నూతన బ్రాంచ్ ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ మారుమూల మంథని ప్రాంతంలో సాఫ్ట్ వేర్ కంపెనీ స్థాపించడం చాలా సంతోషకరమని అన్నారు. రానున్న రోజులలో మంథని ప్రాంతంలో మరిన్ని పరిశ్రమలు కంపెనీలు రానున్నాయని వాటితో ఈ ప్రాంతం అభివృద్ధి పథంలో ముందుకెళుతుందని అన్నారు. ఈ ప్రాంత నిరుద్యోగుల బాధలు తొలగుతాయని వారన్నారు.మరి కొన్ని రోజులలో స్కిల్ యూనివర్సిటీని మన ప్రాంతంలో స్థాపించి విద్యార్థులకు కోచింగ్ ఇప్పిచ్చి పూర్తి అవగాహన కల్పిస్తూ వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని అన్నారు.మా మంథని ప్రాంత మేధస్సుకు ప్రపంచ వ్యాప్తంగా పేరుంది, మంథని నుండి ప్రతి దేశంలో పని చేసే వారు ఉన్నారన్నారు. మారు మూల గ్రామాల్లో ఉపాధి కల్పన కోసం ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీఈవో వెంకట్ చుండి, డైరెక్టర్లు రాధా కిషోర్, సిద్ధార్థ, వైస్ ప్రెసిడెంట్ ఆపరేషన్ సుధాకర్ కమ్మిశెట్టి, వైస్ ప్రెసిడెంట్ వైర్లెస్ డివిజన్ హరి కమలాపురం, జనరల్ మేనేజర్ జ్ఞానేశ్వర్ రెడ్డి, మంథని సీఈవో సిద్దు, మంథని మున్సిపల్ చైర్మన్ పెండ్రు రమా సురేష్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# రఘునాథపల్లి మండల్ పాస్టర్స్ నూతన కమిటీ ఎన్నిక



**రఘునాథపల్లి, సెప్టెంబర్ 14( ప్రజాజ్యోతి):**
రఘునాథపల్లి మండల కేంద్రం లోని కర్మేల్ బాప్టిస్ట్ చర్చి లో నూతన కమిటీనిఎన్నుకోవడంజరిగింది. అధ్యక్షులు. చేరుపెల్లిరాజుఉపాధ్యాక్షులు గందమాల దానియేల్ జనరల్ సెక్రటరీ నల్ల సుకుమార్,జాయింట్ సెక్రటరీ బోల్లేపల్లి వెంకట్,ట్రేజరర్ కొండ థామస్ ఎన్నుకోవడం జరిగింది. ఇట్టి కార్యాక్రమంలో యం. బాలస్వామి నియోజక వర్గం కో-ఆర్డినేటర్. అధ్యక్షతన ఏర్పాటు చేసిన కమిటీ కీ అభినదనలు తెలియజేసారు. కమిటీ మెంబర్స్ గా పాస్టర్ పన్నీరు సుధాకర్, పాస్టర్ గుర్రపు వెంకట స్వామి, సలహాదారులు గుండె జోసెఫ్,ఎడ్ల, మాజాస్, తోపునూరి సంతోష్, పన్నీరు ప్రభాకర్, గుండారపు మార్క్ మండల పాస్టర్స్ అందరు ఎన్నుకోవడం జరిగియున్నది. ఇట్టి ప్రెసిడెంట్, సెక్రెటరీ, ట్రెజరర్, పాస్టస్ అందరికీ కృతజ్ఞతలు తెలియజేసారు భవిషత్తలో మంచి మంచి కార్యక్రమం మాలతో ప్రజలకు సేవలు అందిస్తామని తెలియజేయడం జరిగింది.

# బెస్తం చెరువు వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 14 (ప్రజాజ్యోతి):**
గ్రేటర్ వరంగల్ 43వ డివిజన్ పరిధి బెస్తం చెరువులో వినాయక నిమజ్జనం ఏర్పాట్లను మామునూర్ సిఐ రవికుమార్ శనివారం పరిశీలించారు. నిమజ్జన కార్యక్రమము నిర్వాహనకు చేయవలసిన ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. క్రేన్లు, విద్యుత్తు, తెప్పల ఏర్పాటు, పోలీసు బందోబస్తు, భారీకెడ్ల నిర్మాణం, తాగునీరు తదితర ఏర్పాట్లపై పరిశీలించారు. అన్ని ప్రభుత్వ శాఖల సహకారంతో కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని ఈ సందర్భంగా సిఐ రవికుమార్ తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ కృష్ణవేణి, ఖిలా వరంగల్ మండల రెవెన్యూ సిబ్బంది, 21 కాలనీల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు కర్నే రవీందర్, వినాయక కాలనీ అధ్యక్షుడు సుభాష్ రావు, శ్రీధర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గణేశుడి ఆశీర్వాదంతో ప్రజలు బాగుండాలి

-వాడవాడల్లో మహా అన్నదానం.
-విఘ్నేశ్వరుడికి కుంకుమ పూజ. ప్రత్యేక అర్చనలు.
-మాజీ జెడ్పిటిసి బొల్లం మణికంఠ (అజయ్)

**రఘునాథపల్లి, సెప్టెంబర్ 14( ప్రజాజ్యోతి):**
వినాయక నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి రకరకాల నైవేద్యలతో స్వామివారికి భక్తులు సమర్పిస్తున్నారు శనివారం రఘునాథ్ పల్లి మండల కేంద్రంలోని వివిధ వాడల్లో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మసీదు రోడ్ మల్కాపురం మానస అన్వేష్ గౌడ్ నేపథ్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మహాన్నదాన కార్యక్రమం చేపట్టారు. అలాగే గౌడ వీధిలో పద్మ మెడికల్ షాప్ యజమాని కరీంకోండ ప్రదీప్ కుమార్ నేపథ్యంలో గణేశుడికి ప్రత్యేక పూజలు నిర్వహించగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి బొల్లం అజయ్ మణికంఠ పాల్గొని మాట్లాడుతూ. గణేశుడి ఆశీర్వాదంతో ప్రజలందరూ బాగుండాలని ఆయన అన్నారు గణేశుడు నవరాత్రి ఉత్సవాలు యువకులు ఉత్సవంగా నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్



మహమ్మద్ బాష్మియా,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోళ్లరవి గౌడ్,తాజా మాజీ ఎంపీటీసీ పేర్ని ఉషా రవి దంపతులు. స్థానిక యూత్ నాయకులు రంగు రాజు గౌడ్,కోళ్ల రాజు గౌడ్, హరీష్ గౌడ్,కోళ్ల కిరణ్ కీర్తన గౌడ్,కోళ్ల సాయికుమార్ గౌడ్, రంగు శోభన్ గౌడ్,పద్మశాలి సంఘం నాయకులు కరిమికొండభాస్కర్ పద్మ దంపతులు తదితరులు పాల్గొన్నారు.

# ఏకదంతుడి పూజ కార్యక్రమంలో పాల్గొన్న గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మి గౌడ్

-అతిథిగా ఆహ్వానించిన అంబేద్కర్ యువజన సంఘం

**కేసముద్రం ,సెప్టెంబర్ 14 (ప్రజాజ్యోతి):**
కేసముద్రం మండలం తాళ్లపూస పల్లి గ్రామంలో శుక్రవారంగా గణపతి పండుగ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఏకదంతుడి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్. దేశంలోనే అతిపెద్ద పండుగగా జరుపుకోనే పండగ గణపతి నవరాత్రి ఉత్సవాల పండుగ అని,తాళ్ల పూస పల్లి గ్రామ ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో అయురారొగ్యాలతో సిరి సంపదలతో సంపన్నులు కావాలని ఈ యొక్క గణనాథుని వేడుకున్నారు చిలువేరు సమ్మయ్య గౌడ్..నాకు గణనాథుని సేవలో పాలుపంచుకునే ఇంత గొప్పటి అవకాశాన్నీ కల్పించిన తాళ్లపూసపల్లి అంబేద్కర్ యువజన సంఘం వారికి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టి గ్రామ అధ్యక్షుడు,నరేటి కొమురయ్య, సీనియర్ నాయకులు రాచర్ల రాములు, పెటేరు వెంకన్న, ఉప్పలయ్య ,కాలేరు వెంకన్న, మంద శ్రీనివాస్ గౌడ్ ,బండారి సత్యనారాయణ, శీలం యకన్న, మాజీ సర్పంచ్ కందుకూరి దాసు,యూత్ నాయకులు,శ్రీనివాస్,వల్లాల రాజేందర్గౌడ్ ,అనిల్,శ్రావణ్గౌడ్,వంశీ,సురేందర్,హైదర్,మునేష్,శ్రీనివాస్,రవికుమా



ర్,అంబేద్కర్యూత్నాయకులుబారతలరవి,నగేష్,ప్రశాంత్,ప్రవీణ్,యకాన్న,సందీప్,సనత్,వెంకటేష్,బబ్లూ,డేవిడ్,మహిళలు,పాల్గొన్నారు.

# మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన తంగళ్ళపల్లి రమేష్

- అధైర్య పడొద్దు అండగా ఉంటామని భరోసా

**హన్మకొండ, సెప్టెంబర్14(ప్రజా జ్యోతి):**
హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రములో మరణించిన అంబాల వెంకటస్వామి మృతదేహానికి పూలమాలవేసి పొన్నం యువసేన, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రమేష్ శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేసి అధైర్య పడొద్దు పొన్నం యువసేన, కాంగ్రెస్ పార్టీ తరఫున అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా తంగళ్ళపల్లి రమేష్ మాట్లాడుతూ మరణించిన అంబాల వెంకటస్వామి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నాను అని అన్నారు. ఎల్కతుర్తి మండలంలో నిరుపేదల కుటుంబాలకు కష్టంలో తోడుగా వారి బాధలో అండగా ఉండి ఎల్లప్పుడు అందుబాటులో ఉంటున్నని తెలిపారు. పొన్నం యువసేన అనే పేరుతో నడిచే అటువంటి కార్యక్రమాలు నిరంతరం నిరుపేదల కోసమే ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు శీలం అనిల్ కుమార్, మండల మాజీ



యూత్ అధ్యక్షులు అంబాల స్వామి, ఎల్కతుర్తి మండల సోషల్ మీడియా అధ్యక్షులు చిలుముల వినోద్, యూత్ సీనియర్ నాయకులు రమేష్ చారి, అంబాల జగన్, అంబాల మధు, అంబాల కిట్టు, దాట్ల సాగర్, అంబాల రాజు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని దానాల్లో అన్నదానం గొప్ప.

**-ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి.**

**రాయపర్తి మండలం సెప్టెంబర్ 14 ప్రజా జ్యోతి :**
అన్నం పరబ్రహ్మ స్వరూపం గా భావిస్తూ విఘ్నేశ్వరుని గణపతి నవరాత్రులలో గణపతి నవరాత్రుల సందర్భంగా మహా అన్నదానం కార్యక్రమం చెయిన్చడం నాకు ఎంతో సంతోషాన్ని ఇస్తున్నది. అని యస్. ఆర్.ఆర్ ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ పరి పాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం రాయపర్తి మండలం మైలారం గ్రామంలోనీ దళితవాడలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో యస్. ఆర్.ఆర్ ఫౌండేషన్ ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. అనంతరం వివిధ గ్రామాలలో లోని వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజలను నిర్వహించి అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ప్రజాసేవ లక్ష్యంగా రాజకీయాలకు అతీతంగా ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నానని తన సొంత డబ్బుల నుండి 30% ప్రజాసేవ కోసం రాజకీయాలకు అతీతంగా ఏ గ్రామంలో సమస్యలున్న ఎవరికి ఎలాంటి ఆపదలో ఉన్న తన వంతు బాధ్యతగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నానని ఆయన అన్నారు. గ్రామాలలో నీటి కొరత ఉన్న గ్రామాలను గుర్తించి బోర్లను వేయించడం జరుగుతున్నదని అలాగే దేవాలయాలకు ప్రహరీ గోడల నిర్మాణం పేద కుటుంబం నుండి ఇబ్బందులు పడుతున్న వారికి ఆరోగ్య



కార్యక్రమాలను నిర్వహిస్తూ చనిపోయిన వారికి దశదినకర్మలు సహాయ సహకారాలు ఆర్థికంగా అందిస్తున్నానని ఆయన తెలిపారు. అనంతరం వివిధ గ్రామాలలో కేశవాపురం లోని వినాయక విగ్రహాల వద్ద కిష్టాపురం గ్రామంలో వినాయక విగ్రహాల వద్ద వెంకటేశ్వర పెళ్లి విగ్రహాల వద్ద పన్యా నాయక్ తండాలో అనేక విగ్రహాలలో పూజా కార్యక్రమాలలో పాల్గొని విరాలాలు అందించడం జరిగింది అన్నారు తన పుట్టింది మహిళారం గ్రామం లోనని ఈ గ్రామంలో పుట్టడం తన అదృష్టంగా భావిస్తున్.

# బచ్చన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో పేదలకు అందని ద్రాక్షగా వైద్యం

**-రాత్రి సమయంలో డ్యూటీ డాక్టర్ లేక ప్రజలకు ఇబ్బందులు**
**-బయోమెట్రిక్ వచ్చినెలలు గడుస్తున్న సమయపాలన పాటించని డాక్టర్లు,సిబ్బంది**
**-డాక్టర్లు లేకపోవడంతో ప్రైవేటు ఆసుపత్రులకు ప్రజలు**
**-తూతూ మంత్రంగా సిసి కెమెరాలు**
**-ఆస్పత్రిని సందర్శించిన సిపిఎం బృందం**

**బచ్చన్నపేట సెప్టెంబర్ 14 (ప్రజాజ్యోతి):**
మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ దావకాన అనేక సమస్యలతో ఉందని ప్రజలకు అందని ద్రాక్షగా వైద్యం ఉందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్,మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ లు అన్నారు. శనివారం సిపిఎం మండల కమిటీ బృందం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి దవఖానలో చికిత్స పొందుతున్న పేషెంట్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేరుకు మాత్రమే పదోన్నతి పొందిన ఆసుపత్రిగా కాగితాలలో ఉన్నది తప్ప కనీస సౌకర్యాలు అందక రోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. సరైన సిబ్బంది లేక డాక్టర్లు లేకపోవడం వలన సిబ్బంది లేకపోవడం వల్ల ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించాల్సి వస్తుందన్నారు. హాస్పిటల్లో ఉన్న సీసీ కెమెరాలు ఏ ఒక్కటి కూడా పనిచేయడం లేదన్నారు. రాత్రి సమయంలో డ్యూటీ డాక్టర్ లేకపోవడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే డాక్టర్లను నియమించి రాత్రి సమయంలో అత్యవసర వైద్యం అందించాలన్నారు. రోగులకు పరీక్షలు చేయడానికి సరిపడా పరికరాలు లేకపోవడం వలన




ఏ ఒక్క టెస్టు ఇక్కడ జరగడం లేదని అన్నారు. బయోమెట్రిక్ సిస్టం వచ్చి నెలలు గడుస్తున్నా పనిచేయకపోవడం వలన వైద్యులు సిబ్బంది సమయపాలన పాటించడం లేదన్నారు. వెంటనే బయోమెట్రిక్ సిస్టమును ఉద్యోగులు సిబ్బంది ఉపయోగించి క్రమశిక్షణ పాటించాలని వారు కోరారు. కనీసం ఉద్యోగుల వివరాలతో కూడిన పట్టికను ఏర్పాటు చేయలేదన్నారు. ప్రభుత్వ సంబంధిత అధికారులు బచ్చన్నపేట దావఖాన పై దృష్టి పెట్టి నిధులు కేటాయించి సరైన సౌకర్యాలు కల్పించి మెరుగైన వైద్యం బచ్చన్నపేట ప్రజలకు అందించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు మిన్నలాపురం ఎల్లయ్య, రామగళ్ళ అశోక్,భైరవని బలరాం,అన్నెబోయిన రాజు, తాడెం రాములు, గంగరబోయిన సమ్మయ్య, బోదాస్ సుధాకర్, గుండె రవి,నరసింహస్వామి, కిష్టయ్య,తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదానం కార్యక్రమం

**భీమదేవరపల్లి సెప్టెంబర్ 14 ప్రజా జ్యోతి**
ఎల్కనూర్గణేష్యూత్అసోసియేషన్ఆధ్వర్యంలోమహాఅన్నదానంకార్యక్రమంనిర్వహించారు. ఈకార్యక్రమంలోకాంగ్రెస్జిల్లానాయకులుమాజీఉపసర్పంచ్కోలుగూరిరాజు,ఆదరిరవీందర్,ఉసకోయలప్రకాష్,కమిటీసభ్యులుమాడుగులకిరణ్,పుల్లహరీష్,మాడుగులలోకేష్,మాడుగులజెశ్వంత్,మాడుగులవాసు,ఒస్కులసాయి,విక్టరికిషన్,రాజు,మాడుగులరాఘవేంద్ర,యశ్వంత్ మాడ్గుల తనూజ్ కండె శ్రవణ్ పాల్గొన్నారు.గణేష్ యూత్ అసోసియేషన్ ఆహ్వానం మేరకు ఏర్పాటు చేసిన మహా అన్నప్రసాద కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ప్రత్యేక పూజలో గణేష్ యూత్ అసోసియేషన్ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# శివాజీ యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదానం కార్యక్రమం



**గంగారం సెప్టెంబర్ 14 ( ప్రజా జ్యోతి)**
గంగారం మండల కేంద్రంలోనికోమాట్లగూడెం గ్రామంలో శనివారం శివాజీ యూత్ ఆధ్వర్యంలో గణపతి మండపం వద్ద గణపతి హెూమం కుంకుమ పూజ అర్చన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు అయ్యవారు శివ తివారి చేతుల మీదుగానిర్వహించారు అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు దుర్గం చిన్న లక్ష్మయ్య, సమ్మక్క కుటుంబ సభ్యుల సహకారంతో మహా అన్నదాన కార్యక్రమం గ్రామ ప్రజలు విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు దుర్గం సమ్మయ్య, జనగాం పెంటయ్య, రాములు, వేణు వెంకటేశ్వర్లు రమేష్ సాంబయ్య, శివాజీ యువజన సంఘం సభ్యులు జనగాం శోభన్, సాగర్, శ్రీనివాస్, మహేష్ విష్ణు,ప్రకాష్, కోటి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# భిన్నత్వంలో ఎకత్వానికి హిందీ బాష దోహద పడతుంది.



**రాయపర్తి మండలం సెప్టెంబర్ 14 ప్రజా జ్యోతి.**
భిన్నత్వంలో ఎకత్వం, దేశ ఐక్యతకు హిందీ బాష దోహదం చేస్తుందని రాయపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గారే కృష్ణమూర్తి అన్నారు. పాఠశాలలో శనివారం నిర్వహించిన హిందీ దివస్ లో భాగంగా ఆయన మాట్లాడుతూ మాతృభాషతో పాటు ప్రతి ఒక్కరు హిందీ బాష నేర్చుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో హిందీ ఉపాధ్యాయురాలు సునీత ఆధ్వర్యంలో డ్రాయింగ్ పోటీలు, హిందీ పద్యాలు, కథానికలు వచనాలు, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. పోటీలలో విజేతలకు బహుమతులు అందచేశారు. హిందీ దివస్ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం హిందీ ఉపాధ్యాయురాలు సునీత ఘనంగా సన్మానించారు. ఇందులో ఉపాధ్యాయ బృందం వీరభద్ర శర్మ, ప్రవీణ్ రెడ్డి, రోజా రాణి, రాధ, సురేందర్, శ్రీనివాస్, దేవేందర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వడ్లమూడి బ్రదర్స్ ఆధ్వర్యంలో మహా అన్నదానం కార్యక్రమం

**గార్ల, సెప్టెంబర్ 14(ప్రజా జ్యోతి)**
గార్ల మండల కేంద్రంలోని జీవంచిపల్లి రైల్వే స్టేషన్ ఎదురుగా ప్రియదర్శిని యూత్ ఆధ్వర్యంలో వడ్లమూడి బ్రదర్స్ నిర్వహించిన మహన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన పిఏసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్,వడ్లముడి నాగేశ్వరరావు ఆధ్వర్యం లో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భూక్య నాగేశ్వరరావు, సొసైటీ డైరెక్టర్ శీలంశెట్టి ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రసిడెంట్ మండా రాము గౌడ్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ట్రాన్స్ జెండర్లకు ట్రాఫిక్ వాలంటరీగా ఉపాధి కల్పించిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు...

**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్**


**గీసుగొండ,సెప్టెంబర్ 14(ప్రజాజ్యోతి):**



దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా ట్రాన్స్ జెండర్లకు ట్రాఫిక్ వాలంటరీగా ఉపాధి కల్పించిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు గీసుగొండ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మలపల్లి శ్రీనివాస్ తెలిపారు. హెూంగార్డు తరహాలోనే ట్రాన్స్ జెండర్లకు విధులు అప్పగించాలని సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం హర్షణీయమన్నారు. దీంతో వారికి కొంత ఉపాధి కల్పించినట్లు అవుతుందన్నారు. ట్రాఫిక్ నియంత్రణలో కొత్త ప్రయోగానికి నిర్ణయం తీసుకోవడం వల్ల ట్రాఫిక్ నియంత్రణతో పాటు ట్రాన్స్ జెండర్ లకు ఉపాధి కల్పన లభిస్తుందన్న గొప్ప సంకల్పం సీఎం రేవంత్ రెడ్డిదని అన్నారు. ఆయన ఆలోచన విధానానికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతున్నట్లుశ్రీనివాస్ తెలిపారు.

## జి. జె. సి లో ఘనంగా హిందీ దివాస్

**-హిందీ లెక్చరర్ ని సన్మానం చేసిన అధ్యాపక బృందం**



**జనగామ జిల్లా సెప్టెంబర్ 14(ప్రజాజ్యోతి ):-**

జనగామ తేది. 14-09-2024 శనివారం రోజున స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, ధర్మకంచ జనగామ నందు కళాశాల ప్రిన్సిపల్ నాముని పావని కుమారి ఆధ్వర్యంలో హిందీ దివాస్ ను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మన జాతీయ భాష ( నేషనల్ ల్యాంగ్వేజ్ ) గా పేరుగాంచిన "హిందీ" భాషకు సెప్టెంబర్ 14న ఓ ప్రత్యేకత ఉంది. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 14ను "హిందీ దివస్" (హిందీ దినోత్సవం)గా జరుపుకుంటారు. ఇందుకు గల కారణం 1949వ సంవత్సరం సెప్టెంబర్ 14వ తేదీన హిందీ భాషను అధికారిక భాషగా ప్రభుత్వం ప్రకటించింది. అప్పటి నుండి ఈ తేదీను హిందీ దివస్‌గా జరుపుకోవడం ఆనవాయితీ అని అన్నారు. అధికారిక భాష హిందీ దేవనాగరిక లిపి నుంచి రూపొందించబడింది. ఈ హిందీ భాష చాలావరకూ సంస్కృతం నుంచి గ్రహించబడినది. అయితే కాలక్రమంలో ఉత్తర భారతదేశంలోని ముస్లిం ప్రభావం వల్ల పర్షియన్, అరబిక్, టర్కిష్ పదాలు హిందీలో చేరి ఉర్దూ భాష ఆవిర్భవించింది అని ప్రిన్సిపాల్ విద్యార్థులకు తెలిపారు. కళాశాల హిందీ లెక్చరర్ వి. కవిత మేడంకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకుల బృందం మరియు విద్యార్థిని, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలో ఘనంగా హిందీ దివాస్

**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 14 (ప్రజాజ్యోతి):**




నగరంలోని హంటర్ రోడ్డులో గల ధర్మసాగర్ సాంఘిక సంక్షేమ బాలిక గురుకుల పాఠశాలలో శనివారం హిందీ దివాస్ ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సల్ల శైలజ మాట్లాడుతూ జాతీయ భాష అయిన హిందీ భాషను ప్రతీ విద్యార్థి తెలుసుకోవడంతో పాటు చదువడం, రాయడంపై పట్టు సాధించాలనీ కోరారు. అలాగే పాఠశాల హిందీ ఉపాధ్యాయురాలు మాడిశెట్టి సుధ మాట్లాడుతూ హిందీ భాష దేవనాగరిక లిపి నుంచి రూపొందించబడిందని దీనిని భారత ప్రభుత్వం 1949వ సంవత్సరం సెప్టెంబర్ 14న అధికారిక భాషగా ప్రకటించిందన్నారు. ప్రతీవిద్యార్థి మన మాతృ భాషతో పాటు హిందీపై సంపూర్ణ అవగాహన పెంపొందించుకోవాల న్నారు. హిందీ భాష ద్వారా కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులకు, ఉపాధ్యాయులకు హిందీ భాషపై వ్యాసరచన, వక్తృత్వము, చిత్రలేఖనం మరియు పాటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు ప్రిన్సిపల్ శైలజ ను మరియు హిందీ ఉపాధ్యాయురాలు మాడిశెట్టి సుధ ను సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మడికోండ శైలజ, సునీల ప్రభ, సరిత ప్రభ, దోమ్మటి అనిత, రమాదేవి, ఊడుగుల సుహాసిని మరియు పాఠశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

# మణుగూరులో అరెస్టు చేసిన సిఎల్సి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ జి,లక్ష్మణ్ ,నారాయణ రావు తదితరులను వెంటనే విడుదల చేయాలి

**-బుటకపు ఎన్కౌంటర్ లు ఆపివేయాలి**

**కొత్తగూడ సెప్టెంబర్14(ప్రజాజ్యోతి)**




కరకగూడెం బూటకపు ఎన్కౌంటర్ విషయమై నిజ నిర్ధారణకు వెళ్తున్న పౌర హక్కుల సంఘం(సిఎల్సి) రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ జి.లక్ష్మణ్,రాష్ట్ర కార్యదర్శి నారా యణ రావు,సహాయ కార్యదర్శి కుమారస్వామి తదితర 11 మంది హక్కుల సంఘం నాయకుల్ని మణుగూరు సమీపంలో పోలీసులు నిర్బంధించడాన్ని మా పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నది..నిజనిర్ధారణకు వెళ్లుతున్న వారిని ఆపడం అంటే వాస్తవాలు బయటకు రాకుండా తొక్కిపెట్టడమే అవుతుంది. నిజమైన ఎన్కౌంటర్ అయితే నిజ నిర్ధారణ బృందాన్ని జరిగిన ప్రాంతానికి అనుమతించాలి. కరకగూడెం ఎన్కౌంటర్ పోలీసులు పక్కా పథకం ప్రకారం కాల్చి చంపడం వల్లనే నిజనిర్ధారణ బృందాన్ని, పత్రికల వారిని అనుమతించ కుండా, బయట ప్రపంచానికి వాస్తవాలు తెలియకుండా చేయుటకు నిజ నిర్ధారణ బంధాన్ని అశ్వాపురం పోలీ సు స్టేషన్లో నిర్బంధించారని భావించాల్సి వస్తోంది..నిజనిర్ధారణ బృందాన్ని విడుదల చేసి ఎన్కౌంటర్ జరిగిన ప్రదేశాన్ని సందర్శించి, వాస్తవాలను తెలుసుకొనుటకు అనుమతించాలని మా పార్టీ డిమాండ్ చేస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ప్రజాస్వామిక పాలన అనే ఏడవ గ్యారంటీ ని ఖచ్చితంగా అమలు చేయాలని మా పార్టీ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నది.

# దేశసమగ్రతను కాపాడేపార్టీ బీజేపీ

**తొర్రూరు, సెప్టెంబర్ 14 ( ప్రజా జ్యోతి )**



భారతీయ జనతా పార్టీ (బీజేపీ) సభ్యత్వ నమోదు సమీక్షా సమావేశం శనివారం తొర్రూరు పట్టణంలో స్థానిక పార్టీ కార్యాలయంలో తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ సభాధ్యక్షతన నిర్వహించారు. ఈసమీక్షా సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సభ్యత్వ నమోదు పై సమీక్ష నిర్వహించారు. అనంతరం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని దిశా నిర్దేశం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ సమగ్రతను కాపాడే పార్టీ బీజేపీ మాత్రమేనని, ప్రపంచంలో అత్యదిక సభ్యులు కలిగిన పార్టీగా బీజేపీ ఆవిర్భవించింది అని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ఈ దేశాన్ని అభివృద్ధిలో, ప్రజ సంక్షేమంలో ప్రథమ స్థానంలో నిలపడానికి భారతీయ జనతా పార్టీలో సభ్యులమై వికసిత భారతన్ని నిర్మిద్దాం, రాబోయే రెండు నెలలు కార్యకర్తలందరూ కష్టపడి సభ్యత్వ నమోదు లక్ష్యాన్ని చేరుకోవాలని పిలుపునిచ్చారు, కింది స్థాయిలో ప్రజాప్రతినిధులను గెలిస్తేనే పార్టీ బలం పెరుగుతుంది, ప్రజలను నేరుగా కలిసే అవకాశం ఉన్న సమయం సభ్యత్వనమోదు కార్యక్రమం, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించడం ద్వారా పాలకుర్తి నియోజకవర్గంలో బీజేపీని మరింత బలోపేతం చేసుకోవచ్చని, దానికి పార్టీ సభ్యత్వాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. బీజేపీ విజయవంతం కోసం కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలని సూచించారు. ఈసమావేశంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సభ్యత్వ నమోదు జిల్లా సహ ప్రముఖ్ దొంగరి మహేందర్, నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ సుంకరనేని కోటేశ్వర్,, తొర్రూరు రూరల్ మండలం అద్యక్షుడు బొచ్చు సురేష్, కస్తూరి పులేందర్, శక్తి కేంద్రం ఇంచార్జీలు మరియు సహా ప్రముఖ్ లు పైండ్ల రాజేష్, మంగళపల్లి యాకయ్య,రాయపురం రాజకుమార్,కాగు నవీన్,గట్టు రాంబాబు,వినయ్ శర్మ,పప్పుశెట్టి సంతోష్,కుమ్మరికుంట్ల శివ, శ్రీకాంత్, భాస్కర్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ మహిళలకు రక్షణ కల్పించాలి








- ఈ దేశ మూల వాసుల పైన దాడి అత్యంత హేయమైన చర్య..
- లైంగిక దాడికి పాల్పడ్డ నిందితుడిని కఠినంగా శిక్షించాలి.
- మండల కేంద్రంలో మహిళలతో భారీ ర్యాలీ
- ఏఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు నరసింహమూర్తి.

**వెంకటాపురం సెప్టెంబర్ 14 ప్రజా జ్యోతి :**
ములుగు జిల్లా వెంకటాపురం మండలం కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా జైనూరు మండలంలో ఆదివాసీ మహిళపై లైంగిక దాడి జరిపిన నిందితుడిని కఠినంగా శిక్షించి,ఆదివాసీ మహిళలకు రక్షణ కల్పించాలని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స.నరసింహమూర్తి డిమాండ్ చేశారు.ఇటీవల ఆదివాసీ మహిళపై జరిగిన లైంగిక దాడిని నిరసిస్తూ..వెంకటాపురం మండల కేంద్రంలో ఏఎన్ఎస్ ఆధ్వర్యంలో శనివారం భారీ ర్యాలీ నిర్వహించారు.ముందుగా కొమరం భీమ్ విగ్రహానికి ఆదివాసీ వీర మహిళలు పూల మాలలు వేసి ర్యాలీగా బయలు దేరి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి మానవ హారం నిర్వహించారు. అనంతరం పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీగా వెళ్లి ఏఎస్సై రామచందర్ నాయక్ కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు.షేక్ ముగ్దూం పైన కేసు నమోదు చేయాలని కోరారు.ఈ సందర్భంగా నరసింహమూర్తి మాట్లాడుతూ..ఆదివాసీ గూడెల్లో మహిళలకు రక్షణ కరువైందని,మహిళపై దాడి జరిగిన వారం రోజుల తర్వాత జైనూర్లో ఘర్షణ జరిగితే ప్రభుత్వం అమాయకులు అయిన ఆదివాసీల పైన కేసులు నమోదు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గిరిజన ప్రాంతాల్లో ఆదివాసీ మహిళల పైన ఇలాంటి పైశాసిక ఘటనలు అనేకం చోటు చేసుకుంటున్నట్లు తెలిపారు.ఈ దేశ ములవాసులపైన ముప్పేట దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఎవరికి ఎటువంటి హాని చేయని ఆదివాసీల పైన దాడులు జరుగుతూ ఉండడం దురదృష్ట కరం అన్నారు. మహబూబ్ నగర్ జిల్లాలోని చెంచు తెగకు చెందిన ఆదివాసీ మహిళను వారం రోజుల పాటు హత్యాచారం చేసి ఆమె రహస్య ప్రదేశాలలో గాయాలు చేశారని అన్నారు. ఈశ్వరమ్మ పైన హత్యాచారం చేసి దాడులు చేసిన దోషుల జాడ లేదన్నారు.తొమ్మిది నెలల పాలనలో 1900 వందల కేసులు రాష్ట్రంలో నమోదు కావడం దిగ్భ్రాంతికి గురి చేస్తోందన్నారు.ఈ దేశంలో జంతువులకు ఉన్న విలువ ఆదివాసీలకు లేదన్నారు. మహారాష్ట్ర లోని నందభాయి అనే బిల్లు తెగకు చెందిన ఆదివాసీ మహిళను గిరిజనేతరుడు హత్యాచారం చేసిన కేసులో దేశ అత్యున్నత న్యాయస్థానం ఈ దేశ మూల వాసులపైన దాడిచేస్తే సహించేది లేదని చారిత్రాత్మకమైన తీర్పు ఇచ్చారని గుర్తు చేశారు.ఈ దేశానికి వలస వచ్చిన గిరిజనేతరులు మూల వాసుల పైన దాడులు చేయడం హేయమైన చర్యఅని కోర్టు స్పష్టం చేసిందన్నారు.నేడు గిరిజన ప్రాంతాల్లోకి వచ్చిన వలస గిరిజనేతరుల కారణంగానే ఆదివాసీల ఉనికికి ప్రమాదం సంభవిస్తున్నట్లు తెలిపారు.గిరిజన ప్రాంతాల్లో ఉన్న అక్రమ వలస దారులను ప్రభుత్వం తక్షణమే పంపించాలి.షెడ్యూల్డు ప్రాంతాల్లో ఆదివాసీల మాన,ప్రాణాలకు ఎటువంటి రక్షణ లేదని ఆవేదన వ్యక్తం చేశారు.రానున్న రోజుల్లో ఆదివాసీల పైన వలస గిరిజనేతరుల మూక దాడులు అనేకం జరిగే అవకాశం ఉందన్నారు.గిరిజన ప్రాంతాల్లో దాడులకు పాల్పడుతున్న వలస గిరిజనేతరుల నుండి ప్రభుత్వం ప్రత్యేక రక్షణ చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జైనూరు ఘటనలో ఆదివాసీ మహిళకు జరిగిన అన్యాయానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని,దేశంలో ఇలాంటి ఘటనలు ఉన్నత వర్గాల వారికి జరిగితే బుద్ధి జీవులు,స్వచ్ఛంద సేవా సంస్థలు తీవ్రంగా ఖండించే వారని అన్నారు.ఆదివాసీ మహిళా కాబట్టే పైన తెల్పిన వర్గాల వారు స్పందించ లేదని విమర్శించారు.రానున్న రోజుల్లో మణిపూర్ లాంటి ఘటనలు అనేకం జరిగే ప్రమాదం పొంచి ఉందన్నారు.ఆదివాసీ నవనిర్మాణ సేన ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో మండలం లోని మహిళలు భారీగా పాల్గొని తమ నిరసన వ్యక్తం చేశారు.నాయకులు మోడెం.నాగరాజు,మడకం.రవి,రాజేష్,మహేష్,యెట్టిఝాన్సి,నారాయణమ్మ, సురేందర్,మంతయ్య తదితరులు పాల్గొన్నారు.

# మల్లయ్యపల్లె గ్రామంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం

- దాతలు జాటోత్ లతశ్రీ గణేష్





**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):**
ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం మల్లయ్యపల్లె గ్రామ పంచాయితీలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం వద్ద గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తులకు శనివారం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.అన్నదాన దాతలు మల్లయ్యపల్లె గ్రామానికి చెందిన జాటోత్ లతశ్రీ గణేష్ దంపతులు వంటకాలు ఏర్పాటు చేసి వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గణపతి నవరాత్రి ఉత్సవాలలో అన్నదానం చేయడం మా అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. ఈ అన్నదాన కార్యక్రమంలో గ్రామంలోని గణపతి భక్తులు అధిక పాల్గొని విజయవంతం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామ యూత్ సభ్యులు, సుమారు 200మందికి పైగా భక్తులకు పైగా పాల్గొనడం జరిగిందని పేర్కొన్నారు.

# గ్రామీణ వైద్యుల సేవలు వెలకట్టలేనివి

-బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి.

**రాయపర్తి మండలం సెప్టెంబర్ 14 ప్రజా జ్యోతి.**
వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో నూతన గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం కమిటీని శుక్రవారం శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైనబండ యాదగిరి మైలారంలోఅందుబాటులో ఉంటూ గ్రామ ప్రజలకు అత్యవసరమైన వైద్య సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యుల సేవలు వెలకట్టలేని వని బి.ఆర్.ఎస్ జిల్లా నాయకుడు బిల్లా సుధీర్ రెడ్డి అన్నారు.ఇటీవల రాయపర్తి గ్రామీణ వైద్య సంక్షేమ సంఘం నూతన అధ్యక్షులు ఎన్నికైన తన స్నేహితుడు బండ యాదగిరి ని ఆయన శాలువా కప్పి సన్మానించారు అనంతరం. గ్రామీణ వైద్యులకు ప్రభుత్వం తరపున శిక్షణ అందించి వారి సేవలను మెరుగుపర్చాలి ఇంకా ఎక్కువ స్థాయికి ఎదగాలి అని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లేతకుల యాదవ రెడ్డి, పరుపాటి రవీందర్ రెడ్డి, ఈదులకంటి మహేందర్ రెడ్డి, లేటాకుల మహబూబ్ రెడ్డి, చిర్ర రాములు తదితరులు పాల్గొన్నారు.



# చిర్ర సోమమ్మను పరామర్శించిన ఎస్. ఆర్. ఆర్.

-సంస్థల చైర్మన్ శ్రీనివాస రెడ్డి.

**రాయపర్తి మండలం సెప్టెంబర్ 14 ప్రజా జ్యోతి.**
రాయపర్తి మండలంలోని మైలారం గ్రామంలో ఎస్సీ కాలనీలో అనారోగ్యంతో బాధపడుతున్న చిర్ర సోమమ్మ ను శనివారం పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన ఎస్ .ఆర్ .ఆర్ గ్రూప్ ఆఫ్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆపదలో ఏ కష్టం వచ్చినా ఆదుకుంటున్న శ్రీనివాస్ రెడ్డి హృదయపూర్వక ధన్యవాదములు చిర్ర శ్రీధర్ ఈ కార్యక్రమంలో లేతకుల మధుకర్ రెడ్డి అమ్మిరెడ్డి చిర్ర మల్లయ్య గబ్బెట బాబు పులివెందుల యాదగిరి గాడి పెల్లి వెంకన్న గబ్బెట బాబు చెడిపాక యాకయ్య గాడి పెల్లి రాములు గబ్బెట కొమురయ్య చిర్ర దర్గయ్య తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు

# వీధి కుక్కల దాడిలో బాలుడికి తీవ్ర గాయాలు ఆసుపత్రికి తరలింపు.

రాయపర్తి మండలం సెప్టెంబర్ 14 ప్రజా జ్యోతి.



కుక్కల దాడి లో బాలుడికి తీవ్ర గాయాలైన సంఘటన శనివారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానికులు , కుటుంబ సభ్యుల తెలిపిన కథనం ప్రకారం శుక్రవారం సాయంత్రం మండల కేంద్రానికి చెందిన మొహమ్మద్ నూర్జహాన్ యాకూబ్ పాషా దంపతుల కుమారుడు అంకుష్ ఆరుబయట ఆడుకుంటుండగా కుక్కలు ముక్కుమ్మడిగా దాడి చేశాయి.ఈ ఘటనలో బాలుడికి తీవ్ర గాయాలు అయ్యాయి. బాధితులు తల్లిదండ్రులు హుటా హుటిన హాస్పిటల్ కు తరలించారు. వైద్యాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. కాగా గ్రామస్తులు గ్రామపంచాయతీ కార్యాలయ సిబ్బంది కానీ కుక్కలను పట్టించుకోవడంలేదని గ్రామంలో వందలాదిగా కుక్కలు తిరుగుతున్నాయని ఎవరినీ పడితే వారిని రక్కుతో గీకుతూ దాడి చేసి ఇబ్బందులకు గురిచేస్తున్నాయని వెంటనే గ్రామపంచాయతీ అధికారులు స్పందించి కుక్కలను నిర్మూలించాలని వారు కోరారు.

## నిమజ్జనం రోజు మద్యం అమ్మకాలు బంద్..

-వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



వరంగల్,సెప్టెంబర్14(ప్రజాజ్యోతి):
ఈ నెల 16 గణేష్ విగ్రహాల శోభయాత్ర,నిమజ్జన కార్యక్రమం వున్న నేపథ్యంలో వరంగల్ కమిషనరేట్ పరిధిలో సెప్టెంబర్ 16 (సోమవారం) మద్యం విక్రయాలను నిలిపివేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా శనివారం ఓ ప్రకటనలో తెలిపారు.ఈ నెల 16 ఉదయం 6:00 గంటల నుండి 17 ఉదయం 6:00 గంటల వరకు కమిషనరేట్ వ్యాప్తంగా వైన్ షాపులు (మద్యం దుకాణాలు)మద్యంసరఫరాచేసేబార్-రెస్టారెంట్లు,క్లబ్‌లు,హోటళ్ళు మూసివేయాలని ఆదేశించారు.గణేష్ విగ్రహాల నిమజ్జనాన్ని పురస్కరించుకొని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుండా ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమం నిర్వహించేందుకు సెప్టెంబర్ 16 న మద్యం దుకాణాలు బంద్ చేస్తున్నట్లు తెలిపారు.నిబంధనలు అతిక్రమించి ఎవరైనా మద్యం దుకాణాలు తెరిస్తే చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.నిబంధనలు పాటిస్తూ శాంతియుతంగా గణేష్ నిమజ్జనం కార్యక్రమం జరిగేలా సహకరించాలని పోలీస్ కమిషనర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఈ మార్గానికి మోక్షం ఎప్పుడంటూ రాస్తారోకో.





- గుంతలు,ఇసుక లారీలవల్ల ప్రయాణం నరకం.
- దుమ్ము ధూళితో రోగాల పాలవుతున్న ప్రజలు.

వెంకటాపురం సెప్టెంబర్ 14 (ప్రజాజ్యోతి) :
ములుగు జిల్లా వెంకటాపురం మండలం కేంద్రంలోని శివారు ప్రాంత శివాలయం మూలమలుపు వద్ద ప్రధాన మార్గానికి మరమ్మతులు చేయాలని శనివారం గ్రామస్తులు ధర్నా నిర్వహించారు.వెంకటాపురం-చర్ల ప్రధాన మార్గం రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరగక ముందు నుండి గుంతలు ఏర్పడి అధ్వానంగా తయారయింది.ఎన్నికలు పూర్తయిన తర్వాత నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం రోడ్డు పనులు పూర్తి చేస్తుంది అనుకున్న మండల ప్రజలకు నిరాశ ఎదురయింది. మండల వ్యాప్తంగా ఇసుక క్వారీలు అధికంగా ఉండడంతో ఇసుక కోసం వస్తున్న లారీల వల్ల అద్వానంగా ఉన్న మార్గం దరిద్రంగా తయారైంది. గతంలో సర్కార్ బస్సుల్లో గాని ఇతర వాహనాల ద్వారా వెంకటాపురం నుండి భద్రాచలం చేరుకునే సరికి సుమారు రెండు నుంచి రెండున్నర గంటలు పట్టేది. ఇప్పుడు రోడ్డు ఉన్న పరిస్థితికి ఈ మార్గం వెంట ప్రయాణం చేయాలంటే దాదాపు నాలుగు గంటల నుండి ఐదు గంటల సమయం పడుతుంది.దీనివల్ల ప్రయాణికులు నరకయాతన పడుతు ప్రభుత్వంపై అసహనం వ్యక్తం చేస్తున్నారు.లారీల కారణంగా వచ్చే దుమ్ముతో రహదారికి ఇరువైపుల ఉన్న గ్రామాల ప్రజలు అనేక జబ్బుల బారిన పడుతున్నారు.ఈ మార్గం వెంట ప్రయాణం చేయలేక కొంతమంది ఏటూరునాగారం- మణుగూరు మీదుగా భద్రాచలం వెళ్లాల్సి వస్తుంది.ఈ నరకయాతన ఇంకెన్నాళ్లు అనుభవించాలి ఈ సమస్యను వెంటనే పరిష్కారం చేయాలంటూ ప్రజలు రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు.ధర్నా కారణంగా రహదారికి ఇరువైపులా వందలాది వాహనాలు నిలిచిపోవడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.సమాచారం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని ప్రజలతో చర్చలు జరిపారు.రోడ్డు సమస్యను ఉన్నతాధికారులకు తెలిపి పరిష్కరించే విధంగా చూస్తామని హామీ ఇవ్వడంతో రాస్తారోకో విరమించారు.

# 8800002024 నెంబర్ కు మిస్డ్ కాల్ ఇవ్వండి. బిజెపిలో సభ్యులు అవ్వండి..!




-బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్

వరంగల్,సెప్టెంబర్ 14(ప్రజాజ్యోతి):
వరంగల్ జిల్లాలో సభ్యత్వ నమోదు కార్యక్రమ ప్రారంభోత్సవం జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లాడి తిరుపతిరెడ్డి అధ్యక్షతన సత్యం గార్డెన్స్ లో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా సభ్యత్వ జిల్లా ఇన్చార్జి పొనుగోటి పాపారావు,జిల్లా బిజెపి అధ్యక్షులు గంట రవికుమార్,మాజీ శాసనసభ్యులు కొండేటి శ్రీధర్,అరూరి రమేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా గంట రవికుమార్ మాట్లాడుతూ..దేశ హితం కోసం పనిచేసే పార్టీ బీజేపీ అని కొనియాడారు.గతంలో అధికారంలో ఉన్న పార్టీని ఇప్పుడు అధికారంలో ఉన్న పార్టీ నీ చూస్తున్నామని,రాష్ట్ర అభివృద్దినీ కుంటుపడేలా చేస్తున్నారని,2047 వరకు భారత్ అభివృద్ధి చెందిన దేశంగా చేయాలని లక్ష్యంతో ప్రధాని మోడీ పని చేస్తున్నారన్నారని వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షులు గంట రవికుమార్ అన్నారు.ఎందుకోసం తెలంగాణ కావాలని కోరుకున్నమో అది నెరవేరాలి అంటే బీజేపీ అధికారంలోకి రావడం అవసరమన్నారు.ప్రధాన మంత్రి నిర్దేశించిన ప్రణాళికకు అనుగుణంగా దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన అన్నారు. స్కాంగ్రేస్ ప్రభుత్వం పట్ల నిరాశతో ఉన్నందున ఉత్సాహంగా పార్టీ సభ్యులు అవుతున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సభ్యత్వ జిల్లా సహ ఇన్చార్జి పాపన్న,సభ్యత్వ జిల్లా ప్రముఖ్ కుసుమ సతీష్,ఎస్సీ మోర్చ రాష్ట్ర నాయకులు బన్న ప్రభాకర్,బిజెపి రాష్ట్ర నాయకులు జలగం రంజిత్ కుమార్,జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ గజ్జేల శ్రీరాములు,ZPTC సునీత,కాజీపేట మండల PACS చైర్మన్ వనం రెడ్డి,సభ్యత్వ నియోజకవర్గ సహ ప్రముఖ్ జడ సతీష్,మజ్జిగ జయపాల్ రెడ్డి నియోజకవర్గ మండల డివిజన్ అధ్యక్షులు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు



# పండుగలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి





– వరంగల్ ఏసిపి నందిరామ్ నాయక్

**వరంగల్,సెప్టెంబర్14(ప్రజాజ్యోతి):**
ప్రజలందరూ తమ యొక్క పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని వరంగల్ ఏసీపీ నందిరాం నాయక్ ప్రజలను కోరారు. నగరంలో సెప్టెంబర్ 16న గణేష్ నిమజ్జనం ఊరేగింపు మరియు మిలాద్ ఉన్ నబి పండుగ ఊరేగింపు ఒకే రోజు వస్తుండడంతో వరంగల్ సిపి అంబర్ కిషోర్ ఝా ఆదేశాలతో సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా పర్యవేక్షణలో శనివారం ఏసిపి నందిరాం ఆధ్వర్యంలో వరంగల్ సబ్ డివిజన్ పరిధిలోని ముస్లిం మత పెద్దలందరితో నగరంలోని ఎల్ బి నగర్ క్రిస్టల్ గార్డెన్ లో శాంతియుత కమిటీ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ ఒకే రోజు రెండు మతాల పండుగలు వస్తుండడంతో రెండు వర్గాల మధ్య ఎలాంటి శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా ముస్లిం మత పెద్దలని తమ పండుగ ఊరేగింపు ని వాయిదా వేసుకోవాలని కోరారు. దానికి ముస్లిం మత పెద్దలు అందరూ చర్చించుకుని వారి యొక్క పండుగ ఊరేగింపుని ఈ నెల 19వ తారీకు జరుపుకోవడానికి అంగీకరించారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ మిలాద్ ఉన్ నబీ పండుగ ఉన్నందున అందరూ ఐకమత్యంగా ఉండి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వరంగల్ వాతావరణాన్ని ప్రశాంతంగా ఉంచాలని కోరారు. వినాయక నిమజ్జనానికి అందరి సహకారం అవసరమని మరియు మిలద్ ఉన్ నబీ పండుగకు పోలీసుల సహకారం ఉంటుందని ఏసీ పి నందిరాం తెలియజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఫురాన్, మహమ్మద్ ఆయూబ్, ఎమ్ఏ సుభాన్, మాజి కార్పొరేటర్ సాదిక్ అబ్దుల్లా, మాజీ కౌన్సిలర్ యాకూబ్ పాషా, ఫక్రుద్దీన్, షేమబిడి ఏజాజ్, ఖుర్షిద్, సైపుద్దీన్ మరియు తదితర ప్రముఖ మత పెద్దలు అందరూ సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశంలో సబ్ డివిజన్ పోలీస్ అధికారులు సీఐ లు తుమ్మ గోపి, మల్లయ్య, మచ్చ శివకుమార్, ఎస్సై వెంకన్న తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే, మేయర్...



**హన్మకొండ, సెప్టెంబర్14(ప్రజా జ్యోతి):**
మహా నగరంలో కొలువుదీరిన మహా గణపతుల నిమజ్జనం పట్ల అందరు సంసిద్ధంగా ఉండాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, ఇరిగేషన్ అధికారులతో కలిసి హనుమకొండ 10వ డివిజన్ పద్మాక్షమ్మ గుండం, 49వ డివిజన్ బంధం చెరువుల వద్ద వినాయక నిమజ్జన ఏర్పాట్లను ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ట్రాఫిక్ సమస్య లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి.నిమజ్జన పరిసర ప్రాంతాల్లో నిఘా నేత్రాలు ఏర్పాటు చేయాలి.చిన్న గణపతులను నేరుగా వేసుకునే విధంగా మెట్ల మార్గం కల్పించాలి.భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు లేకుండా ముందస్తు చర్యలు తక్షణమే చేపట్టాలి.సిద్దేశ్వర బండ్ చుట్టూ తాత్కాలిక ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలి.భారీ గణపతులు ఏర్పాటు చేసిన క్రమంలో నిమజ్జనాల వద్ద భారీ వాహనాలు(క్రైన్)లు అందుబాటులో ఉంచాలి అని సూచించారు.బంధం చెరువు అన్యాక్రాంత భూముల నివేదికలు అందించాలి అన్నారు.చెరువులను కబ్జాలు చేస్తే కఠిన చర్యలు తప్పవు.అధికారులు చెరువు శిఖం భూములపట్ల ప్రత్యేక దృష్టి సారించాలి.రానున్న రోజుల్లో హైడ్రా మాదిరి వాడ్రా రానున్నది అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీల అభివృద్ధిలో ప్రత్యేక అధికారుల పాత్ర కీలకం



– జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 14 (ప్రజాజ్యోతి):**
గ్రామ పంచాయతీల అభివృద్ధిలో ప్రత్యేక అధికారుల పాత్ర ఎంతో కీలకమని జిల్లా కలెక్టర్ డా. సత్య శారద తెలిపారు. శనివారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి రామిరెడ్డి తో కలసి మండల పరిషత్, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విధులు కేటాయించబడిన ప్రత్యేక అధికారులు జవాబుదారితనంతో వ్యవహరించాలని, నూతన పంచాయతీరాజ్ చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామపంచాయతీల అభివృద్ధిలో భాగంగా పారిశుద్ధ్యం, నర్సరీ, త్రాగునీరు, విద్యుద్దీపాలు, మురుగుకాలువలు, అంతర్గత రహదారుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పంచాయతీ ఎన్నికలు జరిగే వరకు ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, పంచాయతీ కార్యదర్శుల సమన్వయంతో గ్రామపంచాయతీల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామంలోని పిచ్చి మొక్కలను తొలగించాలని తెలిపారు. ఈ సమావేశంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నిదానాల కన్నా అన్నదానం మిన్న.

-ఎస్సై ప్రమోద్ కుమార్



**శాయంపేట సెప్టెంబర్ 15 ప్రజా జ్యోతి :**
అన్నిదానాల కంటే అన్నదానం మహా గొప్పదానం అని ఎస్సై ప్రమోద్ కుమార్ అన్నారు. గణపతి నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని మండల కేంద్రంలోని ఎస్బిఐ కాలనీ పత్తిపాక రోడ్డులో గణపతి మండపం వద్ద బాసాని పద్మ జయప్రకాష్ దంపతుల ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎస్సై పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీ విఘ్నేశ్వర యూత్ అసోసియేషన్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# లంబోదర యూత్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 14 (ప్రజాజ్యోతి):**
నగరంలోని శివనగర్ గణపతి కాలనీ రోడ్ నెంబర్-3 లో లంబోదర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఉదయం గణపతి వద్ద భక్తులందరూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నారులు, మహిళలు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ ఉత్సవాలకు వనపర్తి హరినాథ్, చిరంజీవి, జనసేవ రూలర్ డెవలప్మెంట్ సొసైటీ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ బొడ్డుపల్లి యాకంబరం, సన్నీ , అరవింద్, రామన్, గణేష్, సుధీర్, అనిల్, శ్రీను, రాహుల్ లు సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జన స్థలాలను పరిశీలించిన సీఐ, ఎస్ఐ

**హన్మకొండ, సెప్టెంబర్14(ప్రజా జ్యోతి):**
ఎల్కతుర్తి మండలంలోని పలు గ్రామాలలో వినాయక నిమజ్జన స్థలాలను ఎల్కతుర్తి సీఐ పులి రమేష్, ఎస్సై గోదారి రాజ్ కుమార్ లు శనివారం పరిశీలించారు. గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా తొమ్మిది రోజులు పూజలు అందుకున్న గణనాథుని నిమజ్జననికి సిద్ధమవుతున్న తరుణంలో నిమజ్జనంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవడంతో పాటు శాంతిభద్రతలకు విగాథం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు తెలిపారు.

## పదో వార్డులో వైభవముగా కుంకుమార్చన



నర్సంపేట/ప్రజాజ్యోతి

నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోగల పదో వార్డులోని పోచమ్మ ఆలయంలో విఘ్నేశ్వరుని పూజా కార్యక్రమంలో భాగంగా 8వరోజు గణపతికి భక్తి శ్రద్ధలతో కుంకుమార్చన నిర్వహించారు వార్డులోని మహిళలు, కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్, పోచమ్మ యూత్ గణేష్ ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో వేద పండితులు నిశాంత్ శర్మ అయ్యగారిచే ఘనంగా జరిపించడం జరిగింది. కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ మాట్లాడుతూ సకల జనులు సౌభాగంతో సుఖ సంతోషాలతో జీవించాలని అష్ట ఐశ్వర్యాలు ఆ సిద్ధి గణపతిని వేడుకొని పూజలు నిర్వహించామని తెలియజేశారు. ఇట్టి పూజా కార్యక్రమంలో తాళ్ళపెల్లి కళ్యాని, నాగిశెట్టి ప్రణీత, ఎదురబోయిన , మౌనిక, అదర్సండె రమదేవి, రావిళ్ళ పద్మజ, రావిళ్ళ సుమతి,దూసరి సంపూర్ణ, పసరుగొండ మానస, కటకం రాజకళ , తొటం వెన్నెల, బొల్లా సుమ, గందె కోటేశ్వరి, బెజ్జంకి మౌనిక, రాళ్ల బండి సరోజన, కొలువుల వసంత, కొలువుల కోకిల, బండి మాదవి, కొలపద్మ మరియు వార్డులోని మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగినది.

## వినాయక నిమజ్జనం కొరకై పాకాల వాగును సందర్శించిన డీఎస్పీ



గూడూరు సెప్టెంబరు 14(ప్రజా జ్యోతి)

గూడూరు మండల కేంద్రం లోని వినాయక నిమజ్జనం కొరకై పాకాల వాగు ను మహబూబాబాద్ జిల్లా డీఎస్పీ తిరుపతిరావు పరిశీలించినారు. భక్తులు తగు జాగ్రత్తలు పాటించి ఎలాంటి మత గొడవలు జరగకుండా జాగ్రతగా నడుచుకోవాలని సూచిస్తూ అలాగే విద్యుత్ లైట్లను ఏర్పాట్లు చెయ్యలని గ్రామ సిబ్బందికి తెలియజేశారు.ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరిగిన గూడూరు పోలీస్ స్టేషన్ సిబ్బందికి ముందస్తు గా తెలియజేయమని చెప్పరు. ఆయన వెంట గూడూరు సిఐ, ఎస్ఐ, గ్రామ పంచాయతీ కార్యదర్శి భీమా నాయక్,గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు .

## రజక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అన్న ప్రసాదం.

హనుమకొండ జిల్లా ప్రతినిధి:సెప్టెంబర్ 14, ప్రజా జ్యోతి.

అన్న ప్రసాద కార్యక్రమం పరకాల పట్టణంలోని రజక సంక్షేమ సంఘం పరకాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం రోజున భక్తులు పాల్గొని వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రజక సంక్షేమ సంఘం గణపతి నవరాత్రి ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాదం చేశారు.ఈ కార్యక్రమంలో గణపతి నవరాత్రి కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# శాయంపేట కి అంబులెన్స్ దర్శనం ఎప్పుడో

-దళిత సంఘ నాయకుడు మారేపల్లి సుధాకర్

శాయంపేట సెప్టెంబర్ 14 ప్రజాజ్యోతి :

ప్రభుత్వాలు మారిన కూడా శాయంపేట మండలానికి '108' అంబులెన్స్ ఇంకా మండలానికి రాకపోవడం చాలా బాధాకరమని దళిత సంఘ నాయకుడు మారేపల్లి సుధాకర్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శాయంపేట మండలానికి 108 అంబులెన్స్ మంజూరు అయ్యిందని పలు మార్లు సమావేశాల్లో చెప్పడం జరిగింది. కానీ ఇప్పటివరకు రాకపోవడానికి ఎక్కడ ఆలస్యం జరుగుతుందో, అసలు మంజూరు అయ్యిందో, కాలేదో అర్థం కానీ పరిస్థితి లో శాయంపేట ప్రజలు ఉన్నారన్నారు. శాయంపేట ప్రాథమిక హెల్త్ సెంటర్ కి ప్రాథమిక చికిత్స కోసం వెళ్ళినప్పుడు అక్కడ పేషెంట్ కి ఏమైనా ఆరోగ్య సమస్య తీవ్ర ఇబ్బంది ఏర్పడినప్పుడు , మెరుగైన చికిత్స కోసం పీహెచ్సీ డాక్టర్ వరంగల్ ఎంజీఎం కి పంపించాలన్న అందుబాటులో అంబులెన్స్ లేకపోవడంతో పేషంట్ యొక్క తల్లిదండ్రులు ప్రాణాలు అరిచేతిలో పెట్టుకొని వేల రూపాయలు ఖర్చు చేసుకొని ప్రైవేటు వెహికల్ లో తీసుకెళ్లవలసిన పరిస్థితులు నెలకొంటున్నాయని అన్నారు. ఈనెల 13 న పత్తిపాక గ్రామానికి చెందిన ఓ పేషెంట్ జ్వరం రాగ చికిత్స కోసం శాయంపేట పిహెచ్సి కి రావడం జరిగింది, చికిత్స సమయంలో ఆ పేషెంట్ యొక్క ఆరోగ్య పరిస్థితి ఎక్కువ కావడంతో అక్కడ ఉన్నటువంటి పిహెచ్సి డాక్టర్ మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం కి పంపియ్యలన్నా అంబులెన్సు లేదు. ఎక్కడ అంబులెన్స్ అందుబాటులో లేకపోవడంతో తల్లిదండ్రులు బోరున విలపిస్తున్న సమయంలో శాయంపేట ప్రధానదారి నుండా వెళ్తున్న ప్రయివేట్ ఆటోని మాట్లాడి దగ్గరుండి పేషెంట్ ని డాక్టర్ సాయి కృష్ణ పంపించడం జరిగింది.



మండలంలో ఎవరికైనా తీవ్రమైన అనారోగ్య సమస్య తీవ్రత ఎక్కువైనప్పుడు ప్రాణాల మీద ఆశలు వదులుకోవాల్సిన పరిస్థితి నెలకొందని అన్నారు. మండలంలోని పలు గ్రామాల ప్రజలకి అందుబాటులో అంబులెన్సు ఉండాల్సిన అవసరమున్నదని, రోగి ప్రాణాలు కాపాడుకోవాలన్న మండలానికి 108 అంబులెన్స్ సౌకర్యం ఉండాల్సిందేనని అన్నారు. ఎమ్మెల్యే చొరవ తీసుకొని వెంటనే మండలానికి అంబులెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు.

# పేద ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలు అందాలి..

- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

హన్మకొండ, సెప్టెంబర్14( ప్రజా జ్యోతి):

దేశంలో పేద ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి వచ్చినప్పుడే అభివృద్ధిలో ముందుకు వెళ్ళగలదని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు.హైదరాబాద్ లోని ఉస్మానియా మెడికల్ కళాశాలలో నిర్వహించిన ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ పాథలాజిస్ట్, మైక్రోబయాలజిస్ట్ తెలంగాణ చాప్టర్ 7వ వార్షిక సమావేశానికి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కావ్య మాట్లాడుతూ ఉస్మానియా మెడికల్ కాలేజ్ స్టూడెంట్ గా చదువుకొని ఇప్పుడు ఎంపీగా ఈ సమావేశానికి రావడం అందరిని కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. పార్లమెంట్ లో మొట్ట మొదటి పాథలాజిస్ట్ డాక్టర్ ఎంపీ గా ఉండడం గర్వంగా ఉందని తెలిపారు. పాథలాజీ అనేది భిన్నమైన సబ్జెక్ట్ అని, ఒక పాథలాజిస్ట్ డాక్టర్ గా గర్వపడుతున్నాని అన్నారు. తను ప్రభుత్వ అస్పత్రిలో 6ఏళ్ళు డాక్టర్ గా పని చేశానని, ఇప్పటికి చాలా ప్రభుత్వ అస్పత్రులలో చిన్న చిన్న పరీక్షలు చేయడానికి కూడా సరైన సౌకర్యాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఏ వ్యాధి నిర్ధారణ చేయాలన్న పాథలాజిస్ట్ పైనే డాక్టర్లు ఆధారపడుతున్నారని అన్నారు. కాబట్టి అన్ని పీహెచ్ సీ, సీహెచ్ సీలు, డిస్ట్రిక్ట్ హాస్పిటల్స్ లలో వ్యాధి నిర్ధారణ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయాలని, ఆ దిశగా తన వంతు కృషి చేస్తానని అన్నారు. కడియం




ఫౌండేషన్ ద్వారా మహిళలకు, గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్స్, విద్యార్థినిలకు హైజినిక్ కిట్స్ తో పాటు విద్య పరంగా, వైద్యం పరంగా అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. రానున్న రోజులలో పాథలాజిస్ట్ లకు మంచి భవిష్యత్ ఉంటుందని అన్నారు. డయాగ్నోస్టిక్ సెంటర్ల ఏర్పాటుకు పాథలాజిస్ట్ లు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. డయాగ్నోస్టిక్ సెంటర్ల ఏర్పాటుకు ప్రభుత్వం తరపున అవసరమైన రాయితీలు కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రభుత్వ అస్పత్రులలో డయాగ్నోస్టిక్ కేంద్రాల ఏర్పాటు చేయడానికి అవసరమైన నిధుల మంజూరు కోసం కృషి చేస్తానని అన్నారు.

# ఆరోవార్డు లో ఘనంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం -దాతలు తేజావత్ సంధ్యా రమేష్

-గణేశుడి ఆశీర్వాదంతో ప్రజలు బాగుండాలి

డోర్నకల్ సెప్టెంబర్ 14( ప్రజాజ్యోతి) :

వినాయక నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి రకరకాల నైవేద్యలతో స్వామివారికి భక్తులు సమర్పిస్తున్నారు శనివారం డోర్నకల్ పట్టణంలో ఆరో వార్డులో లంబోదరుడి మూడో వార్షికోత్సవం లో భాగంగా కౌన్సిలర్ తేజావత్ సంధ్య రమేష్ దంపతులు మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాద శ్రీనివాస్, కౌన్సిలర్ శీలం భాగ్యలక్ష్మి శ్రీనివాస్, మారబోయిన రాంభద్రం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మహాన్నదాన కార్యక్రమం చేపట్టారు.. గణేశుడి ఆశీర్వాదంతో



ప్రజలందరూ బాగుండాలని వారు అన్నారు. అందరి విఘ్నాలు తొలగిపోయి అందరూ ఆయురారోగ్యాలతో భోగభాగ్యాలతో వర్ధిల్లాలని వారు ప్రార్థించారు.

# ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుంది -ఝాన్సీ రెడ్డి







-దేవరుప్పులలో పర్యటించిన ఝాన్సీ రెడ్డి

**దేవరుప్పుల సెప్టెంబర్ 14, (ప్రజాజ్యోతి):-** మండలంలోని మన్ పహాడ్, గొల్లపల్లి, కామారెడ్డి గూడెం గ్రామాలలోని ఆయా వాడలలో కొలువుదీరిన గణనాథులను నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మండపాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గణేశుడి ఆశీర్వాదంతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. పలు వినాయకుల దగ్గర ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు ఝాన్సి రెడ్డిని శాలువాతో సన్మానించారు. బాలయేసు పాఠశాల యాజమాన్యం, శ్రీసాయి ప్రశాంతి విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులతో కాసేపు వాలీబాల్ ఆడి సందడి చేశారు. అనంతరం ఆయా గ్రామాల నుండి వచ్చిన సమస్యలను స్వీకరించి త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్, మండల మహిళా అధ్యక్షురాలు భాగాల మాలతి రెడ్డి, ఎస్సీ, ఎస్టీ, బిసి ఇనుముల నాగరాజు, భూక్యా సజ్జన్, కాడబోయిన గణేష్, మండల ముఖ్య నాయకులు, ఆయా గ్రామ పార్టీ అధ్యక్షులు, మండల యూత్ నాయకులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ లు, ఉత్సవ కమిటీ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళ యూనివర్సిటీకి చాకలి ఐల్లమ్మ పేరు పెట్టడం పాలకుర్తి ప్రజలు హర్షం



**పాలకుర్తి సెప్టెంబర్ 14( ప్రజా జ్యోతి )** హైద్రబాద్ మహిళా యూనివర్సిటీ కి చాకలి ఐలమ్మ పేరును పెడతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన చేయడాన్ని హర్షిస్తూ శనివారం మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో ఐలమ్మ విగ్రహం ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన చాకలి ఐలమ్మ పేరు హైదరాబాదులోని మహిళా యూనివర్సిటీ కి పేరు పెట్టడం పాలకుర్తి ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మహిళా కమిషన్ సభ్యురాలు చిట్యాల శ్వేత, మాజీ సర్పంచులు చిట్యాల రామచంద్రం, వీరమనేని యా కాంతారావు, బుర్కా కుమార్, డాక్టర్ జీ వై సోమయ్య, మాదరాజు యాకయ్య , బండి కొండయ్య,చిట్యాల సోమయ్య,తదితరులు పాల్గొన్నారు.

# గణనాథుడికి పూజలు నిర్వహించిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి






-బొల్లికుంటలొ అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించిన రేవూరి

**సంగెం,సెప్టెంబర్ 14(ప్రజాజ్యోతి):** గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ పరిధిలోని 17వ డివిజన్ బొల్లికుంట గ్రామంలొ మహా గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం నాకౌట్ బాయ్స్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి విచ్చేసి విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ..అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మహా దానమని అన్నారు.ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందన్నారు.ఆధ్యాత్మిక భావంతో మానసిక శక్తి సిద్ధించడంతో పాటు సేవా దృక్పథం అలవడుతుందని,స్నేహపూర్వక వాతావరణం నెలకొంటుందన్నారు.వినాయక చవితి నవరాత్రులు ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో జరుపుకుంటూ లోక క్షేమం కోసం పూజలు,అన్నదానాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు.ఆ గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో కలకాలం వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పద్మాక్షి గుండం, బంధం చెరువు వద్ద వినాయక నిమజ్జనం..

-ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే, మేయర్...



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 14, ప్రజా జ్యోతి.** మహా నగరంలో కొలువుదీరిన మహా గణపతుల నిమజ్జనం పట్ల అందరు సంసిద్ధంగా ఉండాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం నగర మేయర్ గుండు సుధారాణి, ఇరిగేషన్ అధికారులతో కలిసి హనుమకొండ 10వ డివిజన్ పద్మాక్షమ్మ గుండం, 49వ డివిజన్ బంధం చెరువుల వద్ద వినాయక నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ట్రాఫిక్ సమస్య లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, నిమజ్జన పరిసర ప్రాంతాల్లో నిఘా నేత్రాలు ఏర్పాటు చేయాలని, చిన్న గణపతులను నేరుగా వేసుకునే విధంగా మెట్ల మార్గం కల్పించాలని అధికారులకు సూచించారు. సిద్దేశ్వర బండ్ చుట్టూ తాత్కాలిక ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలి.భారీ గణపతులు ఏర్పాటు చేసిన క్రమంలో నిమజ్జనాల వద్ద భారీ వాహనాలు(క్రైన్)లు అందుబాటులో ఉంచాలని, బంధం చెరువు అన్యాక్రాంత భూముల నివేదికలు అందించాలి. చెరువులను కబ్జాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అధికారులు చెరువు శిఖం భూములపట్ల ప్రత్యేక దృష్టి సారించాలి. రానున్న రోజుల్లో హైడ్రా మాదిరి వాడ్రా రానున్నది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు ఉన్నారు.

# ఏఎంసీ చైర్మన్ ను సన్మానించిన మున్సిపల్ చైర్ పర్సన్ ..

**హనుమకొండ జిల్లా ప్రతినిధి:సెప్టెంబర్ 14, ప్రజా జ్యోతి :** పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డిని పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణను మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. అనంతరం చైర్ పర్సన్ ఏఎంసీ చైర్మన్ రాజిరెడ్డిని శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ మాజీ అధ్యక్షులు మహమ్మద్ అలీ, యూత్ నాయకులు మచ్చ సుమన్, నాయకులు మునిగంటి విష్ణువర్ధన్, బత్తిని నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## మహా అన్నదానంలో పాల్గొన్న చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ .



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 14, ప్రజా జ్యోతి.**
పరకాలలో మమత నగర్ , పిట్టవాడ, మాదారం పోచమ్మ గుడి శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాల 8వ రోజు పూజ, మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ. పరకాల ఎస్సై రమేష్ బాబు, పరకాల మున్సిపల్ కౌన్సిలర్లు పసుల లావణ్య రమేష్, బండి రాణి సదానందం గౌడ్, మమత నగర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, పిట్ట వాడ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, మాదారం పోచమ్మ గుడి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చల్లా.



**దామెర, సెప్టెంబర్ 14, ప్రజా జ్యోతి.**
కొద్దిరోజులుగా అనారోగ్యంతో భాదపడుతున్న దామెర మండలం ఓగ్లాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు కేతిపెల్లి శ్రీధర్ రెడ్డి, దామెర మండల ఆంధ్రజ్యోతి విలేకరి మన్నెం ఇంద్రా రెడ్డి, ఊరుగొండ మాజీసర్పంచ్ మల్లాడి రాజిరెడ్డి కోడలు మల్లాడి సింధులను శనివారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. వారి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని మాజీ ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. వారి వెంట పరామర్శించిన వారి మండల అధ్యక్షులు గండు రాము, మాజీ వైస్ ఎంపిపి ఎండి జాకిర్ అలీ, బిఆర్ఎస్ నాయకులు కాంతాల కేశవ రెడ్డి, పుల్యాల రఘుపతి రెడ్డి, సావురే రాజేశ్వర్ రావు, రమేష్ తదితరులు ఉన్నారు.

## గణనాయక వీడ్కోలిక

**డోర్నకల్ సెప్టెంబర్ 14 ప్రజా జ్యోతి**
గణపతి బప్పా..మోరియా, జై బోలో గణేశ్ మహారాజ్‌కీ జై.. అంటూ నినాదాలతో గణపయ్యను గంగమ్మ ఒడికి సాగనంపారు. డోర్నకల్ పట్టణంలో 45వ వార్షికోత్సవాలను పురస్కరించుకొని మహేశ్వరి సేవా సమాజం అధ్యక్షుడు పండరీనాథ్ లడ్డ ఆధ్వర్యంలో తొలి వినాయక నిమజ్జన శోభాయాత్ర శనివారం కన్నుల పండువగా సాగింది. బ్యాండు మేళాల మధ్య యువత, దాండియా ఆటలతో చిన్నారులు నృత్యాలు చేశారు. పురవీధులలో గజాననుడు భక్తులకు దర్శనమిస్తూఊరేగింపుగా వెళ్లి పట్టణ బంధం చెరువు వద్ద నిమజ్జన కార్యక్రమం ఘనంగా అట్టహాసంగా నిర్వహించారు.

# విద్యార్థులు కష్టపడితేనే జీవితంలో అనుకున్న లక్ష్యం సాధ్యం..



**-జిల్లా కలెక్టర్ ప్రావీణ్య.**

**హనుమకొండ జిల్లా ప్రతినిధి:సెప్టెంబర్ 14, ప్రజా జ్యోతి.**
విద్యార్థులు తమ భావి జీవితం కోసం కష్టపడి చదవాలని, కష్టపడి చదివినప్పుడే అనుకున్న లక్ష్యాన్ని సాధించగలరని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఉపయోగపడే సుమారు రూ.7 లక్షల విలువైన నీట్, జేఈఈ, తదితర పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను హసన్ పర్తి జడ్పీ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి, ఐపీఎస్ అధికారి అయిన సంగారెడ్డి ఎస్పీ చెన్నూరి రూపేష్, దాతలైన పారిశ్రామికవేత్త సత్యనారాయణ, ఉదయ్ లు కలెక్టర్ చేతుల మీదుగా కళాశాలకు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కలెక్టర్ ప్రావీణ్య, సంగారెడ్డి ఎస్పీ రూపేష్ హసన్పర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల, బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల్లోని తరగతి గదులను, పరిసరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ కళాశాలకు, పాఠశాలలకు పోటీ పరీక్షల పుస్తకాలు, మౌలిక వసతులను కల్పిస్తున్నారంటే వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకునేందుకేనని పేర్కొన్నారు. కళాశాలకు అందించిన పోటీ పరీక్షల పుస్తకాలను సద్వినియోగం చేసుకుని మంచి విద్యాసంస్థల్లో ఇంజనీరింగ్, మెడిసిన్, విద్యార్థులు మీరు ఏది కోరుకుంటే దానిలో చేరాలన్నారు. భవిష్యత్తులో మంచి ఉద్యోగంలో స్థిరపడాలన్నారు. విద్యార్థులు ఏదో ఒక రోజు ఐఏఎస్, ఐపీఎస్ ఆఫీసర్లు అవ్వాలనే ఉద్దేశంతోనే ఏ సహాయ సహకారాలు కావాలన్నా ఐపీఎస్ అధికారి రూపేష్, ప్రభుత్వం నుండి అందించడానికి తాము సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బాలుర, బాలికల ఉన్నత పాఠశాలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మౌలిక వసతుల కల్పనకు, అభివృద్ధికి పారిశ్రామికవేత్త సత్యనారాయణ రూ. 18 లక్షలు, ఉదయ్ రూ.7 లక్షలను చెక్కుల ద్వారా అందిస్తున్నట్లు ప్రకటించారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, సంగారెడ్డి ఎస్పీ చెన్నూరి రూపేష్ లను హసన్పర్తి పోలీస్ టీం ప్రతినిధులు, జడ్పీ బాలుర బాలికల ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు, కళాశాల అధ్యాపకులు పుష్పగుచ్చాలను అందించి శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో దాతలు సత్యనారాయణ, ఉదయ్, స్థానిక తహసీల్దార్ ప్రసాద్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సునీత, బాలుర ఉన్నత పాఠశాల పూర్వ ప్రధానోపాధ్యాయులు సముద్రాల రామ నరసింహాచార్యులు, ప్రధానోపాధ్యాయులు సుమాదేవి, విజయలక్ష్మి, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు.



# పాలకుర్తిలో బిజెపి సభ్యత్వాలను నమోదు చేయలి

**పాలకుర్తి సెప్టెంబర్ 14( ప్రజా జ్యోతి )**
బిజెపి సభ్యత్వాలు పాలకుర్తిలో మొదటి స్థానంలో సభ్యత్వ నమోదు చేయాలని రాష్ట్ర కార్యవర్గసభ్యులు లేగ రామ్మోహన్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని గౌడ కమ్యూనిటీ హాల్లో బీజేపీ మండల అధ్యక్షులు దుంపల సంపత్ అధ్యక్షతన శనివారం నిర్వహించిన సమావేశానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగరామోహన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఆరు సంవత్సరాలకు ఒకసారి సభ్యత నమోదు కార్యక్రమం కేంద్ర పార్టీ నిర్వహిస్తుదని ప్రతి గ్రామంలో బిజెపి సభ్యత్వాన్ని గ్రామ, మండల నాయకులు, శక్తి కేంద్రం ఇంచార్జిలు, బూత్ అధ్యక్షులు బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ సభ్యత్వాన్ని నమోదు చేయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కో కన్వీనర్, సభ్యత్వ నమోదు మండల ఇన్చార్జి సుకన్య కోటేశ్వర్ జిల్లా అధికార ప్రతినిధి కర్దుల నిరంజన్ జిల్లా నాయకులు కమ్మ గాని శ్రీకాంత్, భాగాల నవీన్ రెడ్డి, జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జి ఐరెని రామారావు, జిల్లా బీజేవైఎం కార్యదర్శి రాణ ప్రతాప్, మండల ప్రధాన కార్యదర్శులు పెనుగొండ సోమేశ్వర్ వేల్పుల దేవరాజు,పట్టణాధ్యక్షులు పబ్బ సంతోష్, మండల ఉపాధ్యక్షులు ఈర్ల రాజు, బోనగిరి శ్రీనివాస్,



నూనవత్ శంకర్, బీజేవైఎం మండల అధ్యక్షులు గోనె అమరేందర్, ఓబిసి మండల అధ్యక్షులు మామిళ్ళ వెంకన్న, దళిత మోర్చా మండల అధ్యక్షులు కొడిశాల యాదగిరి, గిరిజనమోర్చా మండల అధ్యక్షులు లకావత్ రవి,కాసోజు ఉపేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో పోషణమాస కార్యక్రమం

**కొడకండ్ల / జనగామ, సెప్టెంబర్ 14 (ప్రజాజ్యోతి) :**
ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మండలంలోని రామేశ్వరం గ్రామపంచాయతీ పోలకొండ అంగన్వాడి కేంద్రంలో శనివారం అంగన్వాడీ టీచర్ మునికుమారి ఆధ్వర్యంలో పోషణ మాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలు, తల్లులు, పిల్లలకు పోషణ మాస ప్రాముఖ్యతను తెలియజేశారు. అనంతరం పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ శారద, ఆయా, తల్లులు, గర్భిణీలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



# భారతీయ జనతా పార్టీ నర్సంపేట నియోజకవర్గ సభ్యత్వ నమోదు కార్యక్రమం

**నర్సంపేట/ప్రజాజ్యోతి :**
భారతీయ జనతా పార్టీ నర్సంపేట నియోజకవర్గ సభ్యత్వ నమోదు కార్యక్రమం2024 లో పాల్గొన్న బిజెపి నాయకులు,వరంగల్ జిల్లా సభ్యత్వ ఇంచార్జ్ పాపారావు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ఈ దేశాన్ని అభివృద్ధిలో, ప్రజ సంక్షేమంలో ప్రథమ స్థానంలో నిలపడానికి భారతీయ జనతా పార్టీలో సభ్యులమై వికసిత భారతన్ని నిర్మిద్దాం, రాబోయే రెండు నెలలు కార్యకర్తలందరూ కష్టపడి సభ్యత్వ నమోదు లక్ష్యాన్ని చేరుకోవాలని పిలుపునిచ్చారు, కింది స్థాయిలో ప్రజాప్రతినిధులను గెలిస్తేనే పార్టీ బలం పెరుగుతుంది, ప్రజలను నేరుగా కలిసే అవకాశం ఉన్న సమయం సభ్యత్వనమోదు కార్యక్రమం, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించడం ద్వారా తెలంగాణలో బీజేపీని మరింత బలోపేతం చేసుకోవచ్చని, దానికి పార్టీ సభ్యత్వాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. కార్యకర్తల సహకారంతో ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం అన్ని గ్రామాలలో విజయవంతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేసారు, సభ్యత్వ నమోదు కోసం 8800002024 నంబర్ కి మిస్ కాల్ ఇచ్చి తద్వారా మీ యొక్క వివరాలు పొందుపరిచి భారతీయ జనతా పార్టీ సభ్యులు కాగలరని కోరుచున్నాను. ఈ కార్యక్రమంలో.జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, ఎస్సీ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్,మాజీ



ఎంపీ సీతారాం నాయక్,కుసుమ సతీష్, ఉమ్మడి మాజీ జిల్లా అధ్యక్షులు ఎడ్ల అశోక్ రెడ్డి , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ షా,వన్నాల శ్రీరాములు,వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శులు డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, నర్సంపేట కాంటెస్ట్ అభ్యర్థి కంభంపాటి పుల్లారావు, తిరుపతిరెడ్డి, ఉపాధ్యక్షులు అజ్మీర శ్రీనివాస్, నర్సంపేట నియోజకవర్గం కన్వీనర్ వడ్డేపల్లి నరసింహారాములు, ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు బన్నా ప్రభాకర్, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి, మరియు వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శక్తి కేంద్ర ఇన్చార్యులు, బూత్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గణపతి నవరాత్రి ఉత్సవాల్లో మహా అన్నదానం

**పాలకుర్తి సెప్టెంబర్ 14( ప్రజా జ్యోతి)**
గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం మండల కేంద్రంలోని ఏసి రెడ్డి నగర్ నవ చైతన్య యూత్ ఆధ్వర్యంలో అన్న దాతలు మామిండ్ల రజిత,భర్తృహరి, ఎస్సీ కాలనీ అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో అన్న దాతలు రామగిరి ప్రవంతి, నాగరాజు.సలేంద్ర రమ, సోమన్న. గణపతి దేవునికి పూజలు నిర్వహించి భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం ప్రధానమైందని అన్నం పరబ్రహ్మ స్వరూపమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏసి రెడ్డి నగర్ లోని నవ చైతన్య యూత్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మామిండ్ల అరవింద్, మామిండ్ల శివ ప్రసాద్, మామిండ్ల హరికృష్ణ, దాసరి మధు, దాసరి మణికంఠ, ఎస్సీ కాలనీ అంబేద్కర్ యూత్ అధ్యక్షులు ఎడవెల్లి



ప్రభంజన్, ఎడవెల్లి సోమేశ్వర్, కృష్ణ, రమేష్, (టైలర్) యాకయ్య, యాకయ్య, జలగం నరేష్, గడ పురం శ్రీనివాస్, ఏనుగు తల అశోక్, ఎలుమ కంటి సతీష్, సందీప్, పాల్గొన్నారు.

# సీతారాం ఏచూరి మృతి సిపిఎం పార్టీ ఉద్యమానికి తీరని లోటు

**-ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి**
**-సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు శెట్టి వెంకన్న**

**దోర్నకల్ సెప్టెంబర్ 14 (ప్రజాజ్యోతి):**
సిపిఎం పార్టీ ఆల్ ఇండియా కార్యదర్శి సీతారాం ఏచూరి మృతికి పార్టీకి తీరనిలోటని జిల్లా కార్యవర్గ సభ్యులు శెట్టి వెంకన్న అన్నారు శనివారం మండల కేంద్రంలోని పెరుమాండ్ల సంకీస గ్రామంలో ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సంతాప సభకు సిపిఎం పార్టీ గ్రామ కార్యదర్శి గండు రవి ఆధ్వర్యంలో ముఖ్య అతిథి సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు శెట్టి వెంకన్న, మాట్లాడుతూ సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి దేశానికి సిపిఎం పార్టీ ఉద్యమాలకు తీరని లోటు అని అన్నారు. సీతారాం ఏచూరి విద్యార్థి దశ నుండి అనేక ప్రజా ఉద్యమాలలో పాల్గొని సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎదిగారని సిపిఎం పార్టీ ఉద్యమాలను వామపక్ష ఉద్యమాలను చేయడంలో ఆయన కీలక పాత్ర వహించండి అలాగే 2005 నుండి 2017



వరకు రాజ్య సభ సభ్యునిగా పార్లమెంటులో తన గలాన్ని విప్పి ప్రజలకు ఉపయోగపడేటువంటి చట్టసభలో చట్టాలు చేసే దాంట్లో కీలకమైనటువంటి పాత్ర పోషించి ప్రజలలో తనదైన ముద్రను వేసుకున్నదని అటువంటి గొప్ప మేధావి లేకపోవడం చాలా బాధాకరమని వారు తెలిపారు ఈ కార్యక్రమంలోమండల కార్యదర్శి వర్గసభ్యులు బొబ్బ వెంకటరెడ్డి,మాజీ సర్పంచ్ బొబ్బలక్ష్మీ,ఆర్.మారుకొండయ్యా, గామ నాయకులు ఎస్.శ్రీను,పి వెంకటప్పయ్య,రామగాని బిక్షం, ఉబ్బని ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు

## స్నేహ యూత్ అసోసియేషన్ అద్వర్యం లో అన్నప్రసాద వితరణ కార్యక్రమం



**నర్సంపేట/ప్రజాజ్యోతి**
నర్సంపేట పట్టణంలో గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా (స్నేహ నగర్ ) స్నేహ యూత్ అసోసియేషన్ అద్వర్యం లో నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా పూజలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన, అన్నప్రసాద దాత 9 వ వార్డు కౌన్సిలర్ రాయిడి కీర్తి దుశ్యంత్ రెడ్డి,మునిసిపల్ చైర్మన్ గుంటి రజని కిషన్,మునిసిపల్ కో ఆప్షన్ సభ్యులు నాయిని సునీత. ఈ కార్యక్రమానికి సహాయ సహకార దాతలుగా మెర్గు దీక్ష మోహన్, వైనాల స్నేహలత శ్యామ్ రాజ్, గాండ్ల ప్రవంతి శ్రీకాంత్, గాడిదాసి అమల పైడి, దిద్ది సరిత రాజకుమార్, మాటేటి మాధవి కార్తీక్ సహకరించడం జరిగింది.ఇట్టి కార్యక్రమం లో యూత్ బాధ్యులు నాయిని వేణుచంద్, మెడిద శ్రీనివాస్, కొల్లాపురం రాజేష్, గాలి శ్రీనివాస్, నాయిని సతీష్, గద్దం వినయ్, ఆబోతు రాజకుమార్, వేల్పుల కుమార్, మట్టపెల్లి శ్రీనివాస్, రాదారపు శివాజీ, నాయిని చందు, మేక మహేష్ మరియు స్వర్ణ భారతి యూత్ బాధ్యులు పాల్గొనడం జరిగింది.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన మహాత్మ జ్యోతిరావు బాపూలే నర్సంపేట విద్యార్థులు



**నర్సంపేట/ప్రజాజ్యోతి :**
వరంగల్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 10వ తేదీన హనుమకొండ జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగిన అండర్ 12,14 సంవత్సరాల బాలికల విభాగంలో నర్సంపేటలోని మహాత్మ జ్యోతిరావు బాపులే స్కూల్ విద్యార్థులు పరుగు పందెంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వర్షిత, సహస్ర,నయానిక,అక్షర గోల్డ్ మెడల్ సాధించారు..షాట్ పుట్ విభాగంలో రక్షిత, లేఖ సిల్వర్ మెడల్ సాధించారు.ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలు ఈనెల 18,19వ తేదీలలో హైదరాబాదులో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రిన్సిపల్ మంగా తెలిపారు.జిల్లాస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు పాఠశాల ప్రిన్సిపాల్ మంగా, పిఈటి శిరీష మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు.